www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 10 | వెల రూ.5.00

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న
ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
: 99484 33277 / 7288825681

Published from: Karimnagar, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar
హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 98 | గురువారం | 19 సెప్టెంబర్, 2024




# పరిశ్రమలకు ఊతం



## ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తాం

- మహిళలు, పెట్టుబడిదారులకు ప్రోత్సాహం
- ట్రిలియన్ డాలర్ల ఎకానమీ కోసం కృషి
- స్కిల్ వర్సిటీ ద్వారా యువతకు శిక్షణ
- ఎంఎస్ఎంఈ పాలసీ-2024 ఆవిష్కరణలో సీఎం

కాంగ్రెస్ సర్కార్ పార్టీలకతీతంగా అభివృద్ధి ఫలాలను అందజేస్తోందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎంఎస్ఎంఈ పాలసీ-2024ని బుధవారం ప్రారంభించింది. మాదాపూర్ శిల్పకళా వేదిక లో జరిగిన ఈ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.. 'రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు ఎంఎస్ఎంఈల ను ప్రోత్స హించాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర సంపదను పెంపొందించాలనే ఉద్దేశంతోనే ఎంఎస్ఎం ఈ పాలసీ-2024 ను ఆవిష్కరించాం. కరో నా తర్వాత ప్రపంచవ్యాప్తంగా చాలా మార్పు లు వచ్చా యి. తెలంగాణ వడ్డించిన విస్తరి లాం టిది. పెట్టుబడులకు అనుకూలమైన ప్రాంతం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పెట్టుబడులు పెట్టేందుకు చ్కెనా తర్వాత తెలంగాణానే బెస్ట్ ప్లేస్ అన్నారు.

**హైదరాబాద్, సెప్టెంబర్ 18 :** తెలంగాణకు మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేందుకే ఎంఎస్ ఎంఈ పాలసీని తీసుకొచ్చామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పరిశ్రమల కోసమే యంగ్ ఇండియా స్కిల్ యూని వర్సిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్కిల్ యూనివర్సిటీ లో పరిశ్రమలకు ఉపయోగపడే కోర్సులు పెడతామన్నారు. తద్వారా గ్రామాల్లో ఉండే యువతకు ఉపాధి కల్పిస్తా మన్నారు సీఎం రేవంత్ రెడ్డి . ప్రతియేటా లక్ష మంది ఇంజనీరు బయటకు వస్తున్నారు.. ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చి పరిశ్రమలకు ఉపయోగపడేలా చేస్తామ న్నారు.

మిగతా 2 లో

# 400 కోట్లు ఇవ్వనందుకే..

## నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూల్చివేత


- ఆనంద కన్వెన్షన్ ఎందుకు కూల్చలేదు!
- వివేక్ ఫామ్‌హౌజ్‌ను కూల్చే దమ్ముందా?
- బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆరోపణ



**హైదరాబాద్, సెప్టెంబర్ 18:** సినీ నటుడు అక్కినేని నాగార్జున రూ.400 కోట్లు అడిగితే ఇవ్వనందుకే ఎన్ కన్వెన్షన్ కూలగొట్టారని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సంచలన ఆరోపణలు చేశారు. బుధవారం ఆయన తెలంగాణ భవన్‌లో విరీడియా సమావేశంలో మాట్లా డారు. ఎఫ్‌టీఎల్ జోన్‌లో ఉందని నాగార్జునకు సం బంధించిన ఎన్ కన్వెన్షన్‌ను కూలగొట్టారు. అయితే హిమాయత్ సాగర్‌లో ఆనంద కన్వెన్షన్ ఉంది. ఎన్ కన్వెన్షన్ కూలగొట్టిన ఈ మొగోడు, సిఫాయి, హైదరాబాద్‌లోని చెరువులను రక్షించే రక్షడు రేవంత్ రెడ్డి ఆనంద కన్వెన్షన్‌ను ఎందుకు కూలగొట్టడం లేదని ప్రశ్నించారు. ఇండస్ట్రీలో నడుస్తున్న టాక్ ఏంటంటే నాగార్జున రూ.400 కోట్లు ఇవ్వనందుకే కూల్చివేస్తున్నారనే చర్చ జరుగుతుందన్నారు. ఆనంద కన్వెన్షన్ వాళ్లు ముడుపులు ముట్ట చెప్పినందుకే కూల్చలేదని ఆరోపించారు.

మిగతా 3 లో

# డీఎస్పీగా నిఖత్ జరీన్



**హైదరాబాద్, సెప్టెంబర్ 18:** బాక్సర్ నిఖత్ జరీన్‌కు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. నిజామాబాద్‌కు చెందిన బాక్సర్ నిఖత్ జరీన్‌కు డీఎస్పీ ఉద్యోగం లభించింది. ఈ మేరకు తెలంగాణ డీజీపీ జితేందర్ చేతుల విరీదుగా నిఖత్ జరీన్ డీఎస్పీగా నియామక పత్రం అందుకున్నారు. నిఖత్ జరీన్‌కు మూడేళ్ల పాటు ప్రొబెషనరీ ట్రైనింగ్ ఉంటుంది. కాగా, గత నెల 1న జరిగిన కేబినెట్ సమావేశంలో ఆమెను గ్రూప్ వన్ స్థాయి అధికారిగా నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. సెక్షన్ 4లోని తెలంగాణ రెగ్యులేషన్ ఆఫ్ అపాయింట్‌మెంట్స్‌కు సవరణ చేసి స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్ కు గ్రూప్-1 స్థాయి ఉద్యోగం ఇవ్వాల్సిందిగా ప్రభుత్వం హెూంశాఖను ఆదేశించింది.



## పిల్లల భవిష్యత్ కోసం

# దీర్ఘకాల పెట్టుబడి

- అమల్లోకి ఎన్‌పీఎస్ వాత్సల్య పథకం
- ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రారంభం

2 లో..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 :** పిల్లల కోసం బడ్జెట్‌లో ప్రకటించిన ఎన్‌పీఎస్ వాత్సల్యను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం ప్రారం భించారు. పిల్లల భవిష్యత్ కోసం దీర్ఘకాలం పెట్టు బడి పెట్టాలనుకునే వారు ఈ పెన్షన్ ఖాతాను వినియోగించుకోవచ్చు. ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతా ను ఆన్‌లైన్‌లో లేదా బ్యాంక్ శాఖను లేదా పోస్టా ఫీసులో ప్రారంభించొచ్చు. ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతాలో కనీసం రూ.1000 మదుపు చేయొచ్చు.

# జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఓకే

## రామ్‌నాథ్ కోవింద్ కమిటీకి ఆమోదం

## రానున్న పార్లమెంటు సమావేశాల్లో బిల్లు

4 లో..





# నల్లగొండ బీఆర్ఎస్ కార్యాలయం కూల్చేయండి

3 లో..

అనుమతి లేకుండా నిర్మించడంపై హైకోర్టు ఆగ్రహం

# పరారీలో జానీ మాస్టర్

- డ్యాన్స్ మాస్టర్‌పై పోక్సో కేసు
- బృందాలుగా గాలిస్తున్న పోలీసులు
- జానీది లవ్ జిహాదీ కేసన్న బీజేపీ మహిళా మోర్చా

3 లో..



# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

2

గురువారం

19 సెప్టెంబర్ 2024


## ఆదివాసీ సమస్యలపై ఎమ్మెల్సీకి వినతి

**బెజ్జూరు:** ఆదివాసీల సమస్యలపై ఎమ్మెల్సీ దండే విఠల్ కు కొలవార్ మన్నేవార్ సేవా సంఘం సభ్యులు వినతి పత్రం అందజేశారు. బుధవారం ఎమ్మెల్సీ బెజ్జూరు మండల కేంద్రానికి సంఘం సభ్యులు కలిశారు. తమ సంఘం భవనం కోసం నిధులు కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. దీనికి ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించారని సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దల శంకర్ ఆదివాసీ కొలవార్ (మన్నేవార్) సేవా సంఘం మండల అధ్యక్షులు, మనేపెల్లి మల్లేష్ బెజ్జూర్ గ్రామ ఉపాధ్యక్షులు, మనేపెల్లి లక్ష్మణ్ కొలవార్ సేవా సంఘం జిల్లా ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి, పెద్దల సుగుణ మాజీ సర్పంచ్ మరియు కొలవార్ సేవా సంఘం మహిళా అధ్యక్షురాలు, నాయిని బాగ్య, మెడి సతీష్ యువజన సంఘం అధ్యక్షులు, పెద్దల వెంకటి గ్రామ ఉపాధ్యక్షులు, తొర్రెం వినోద్ యువజన సంఘం ముఖ్య సలహాదారులు, పెద్దల నగేష్ ఉపాధ్యక్షులు, పోల్క వెంకటేష్ ఆదివాసీ కొలవార్ (మన్నేవార్) సేవా సంఘం జిల్లా ముఖ్య సలహాదారులు, మేకల గొంతయ్య ఉపాధ్యక్షులు, తల్ల గొంతయ్య ఉపాధ్యక్షులు, నాయకులు చింతపూడి ప్రకాశ్, సాయి, పెద్దల మల్లేష్, టేకం లక్ష్మి, తల్ల అపర్ణ, బుర్స సంధ్య తదితరులు పాల్గొన్నారు.



## పిల్లల భవిష్యత్ కోసం
# దీర్ఘకాలం పెట్టుబడి

(మొదటిపేజీ తరువాయి)

ఎన్‌పీఎస్ విత్‌డ్రాలకు సంబంధించి మార్గదర్శకాలను రూపొందిస్తున్నారు. భవిష్యత్‌లో మంచి ప్రతిఫలం అందుకోవాలనుకునేవారు ఎన్‌పీఎస్ ఖాతాను ఎంచుకోవచ్చని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. గడిచిన పదేళ్లలో 1.86 కోట్ల మంది ఎంపిక చేసుకున్నారని, వారి మదుపు విలువ రూ.13 లక్షల కోట్లుగా ఉందని పేర్కొన్నారు. ఎన్‌పీఎస్‌లో పెట్టుబడులు ఈక్విటీలో 14 శాతం, కార్పొరేట్ డెట్‌లో 9.1 శాతం, ప్రభుత్వ సెక్యూరిటీల్లో 8.8 శాతం చొప్పున ప్రతిఫలం ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఎన్‌పీఎస్ ఖాతాకు వాత్సల్య అదనం. చిన్నారుల పేరు మీద ఎవరైనా ఖాతా తెరిస్తే వారికి 18 ఏళ్లు వచ్చాక సాధారణ ఖాతాగా మారుతుంది. ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ వంటి బ్యాంకులు ఎన్‌పీఎస్ వాత్సల్య పథకాన్ని ప్రారంభించాయి. పథకం ప్రారంభం సందర్భంగా ఐసీఐసీఐ బ్యాంక్ కొందరు చిన్నారుల పేరు మీద వాత్సల్య ఖాతాలను ప్రారంభించింది. తల్లిదండ్రుల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా వాత్సల్య స్కీమ్‌లో ఎప్పటికప్పుడు మార్పులు చేపడతామని ఆర్థిక శాఖ కార్యదర్శి నాగరాజు మద్దిరాల ఈ సందర్భంగా తెలిపారు.

## ఆలయ విశిష్టతకు భంగం వాటిల్లకుండా
# అభివృద్ధి పనులు

**చారిత్రక ఆనవాళ్ళు దెబ్బతినకుండా జాగ్రత్తలు**

**ఆలయ పనుల పురోగతిపై మంత్రి సురేఖ సమీక్ష**



**హైదరాబాద్, సెప్టెంబర్ 18 :** రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో చేపట్టే అభివృద్ధి పనులు దేవాలయాల ప్రాశస్త్యం, క్షేత్ర విశిష్టతకు భంగం కలగకుండా, చారిత్రక ఆనవాళ్ళు దెబ్బతినకుండా జాగ్రత్తగా చేపట్టాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖమంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. రాష్టంలోని ప్రముఖ దైవ క్షేత్రాలైన కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి ప్రగతి, వైటిడిఎ ఆధ్వర్యంలో యాదాద్రి దేవాలయ పురోగతికి చేపడుతున్న కార్యక్రమాలు, భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్, పలు దేవాలయాల్లో సౌకర్యాల కల్పనపై సచివాలయంలో మంత్రి కొండా సురేఖ దేవాదాయశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంత రావు, వైటిడిఎ వైస్ చైర్మన్ కిషన్ రావు, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకన్న గౌడ్, డిఈఈ ఐశ్వర్య, వైటిడిఎ ఎస్టేట్ ఆఫీసర్ సంతోష్, కంచి కామకోటి వేదపాఠశాల ఛైర్మన్ గోవింద హరి, కన్జర్వేషన్ ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, దేవాలయాల ప్రగతికి చేపట్టే పనులు అటవీ, దేవాదాయ, పర్యాటక, సాంస్కృతిక, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ తదితర శాఖల సమన్వయంతో ఎలాంటి ఆటంకాలు కొనసాగేలా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మానిటరింగ్ కమిటి నివేదిక సమర్పించిన తర్వాత యాదగిరిగుట్ట గర్భగుడి విమాన గోపురం స్వర్ణతాపడం, వేదపాఠశాల నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో గోవింద హరి ఛైర్మన్ గా రాయగిరిలో 20 ఎకరాల్లో 43 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో వేదపాఠశాలను నిర్మించనుట్లు మంత్రి సురేఖ ప్రకటించారు. సిద్ధమైన అన్నదాన సత్రాన్ని త్వరలోనే ప్రారంభించనున్నట్లు మంతి సురేఖ తెలిపారు. యాదాద్రి దేవస్థానానికి రాకపోకల నిమిత్తం ఎగ్జిట్ ఫ్లై ఓవర్ పైనే ఆధారపడిన భక్తులకు నెట్వర్క్ ఆర్చ్ బ్రిడ్జ గొప్ప ఉపశమనం లభించనున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు. స్టీల్ తో నిర్మించనున్న 64 మీటర్ల ఈ ఫ్లై ఓవర్ ఇండియాలోనే రెండవ అతి పొడవైన బ్రిడ్జ కావడం తెలంగాణకు ప్రత్యేకతను తెచ్చి పెడుతుందని మంత్రి అన్నారు. 3 నెలల్లో ఈ లింకింగ్ నిర్మాణ పనులు పూర్తి చేసే దిశగా అధికారులు చర్యలు చేపట్టేలా మంత్రి సురేఖ దిశా నిర్దేశర చేశారు. ఖచ్చితమైన ప్రణాళికతో కీసరగుట్ట దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనల ప్రకారం రామప్ప దేవాలయం స్ఫూర్తితో కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి దేవస్థానం, నాట్యమండపం, పరిసరాలను తీర్చిదిద్దాలని సూచించారు. దేవాలయం చుట్టూ ఉన్న లక్ష్మీనరసింహా, ఆంజనేయ, నాగదేవతల ఆలయాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు. ప్రతిపాదనలు సిద్ధం చేసి అభివృద్ధి పనులతో సంబంధమున్న ఆయా శాఖలకు పంపి ఆమోదం తీసుకోవాలన్నారు. శ్రావణమాసం, కార్తీక మాసాల్లో విశేషంగా భక్తులు స్వామివారిని దర్శించుకుంటు న్నందున భక్తుల తాకిడిని తట్టుకునేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశా నిర్దేశర చేశారు. దేవాలయ ప్రాశస్త్యాన్ని వివరించే పుస్తకాల ముద్రణతో పాటు వెబ్సైట్ ను ఆధునీకరించాలని సూచించారు. దీర్ఘకాల మనగలిగేలా, భక్తులు, పర్యాటకులను ఆకట్టుకునేలా పర్యావరణహిత విధానాలను అనుసరిస్తూ పటిష్టంగా నిర్మాణాలు చేపట్టాలన్నారు. శ్రీరాముడు ప్రతిష్టించినట్లుగా చెప్పబడుతున్న కీసరగుట్ట దేవాలయంలో శ్రీరాముడి విగ్రహాన్ని ప్రతిష్టించాలని సూచించారు. కులవృత్తులు, మహిళాసంఘాల సభ్యులకు దేవాదాయ శాఖ తరపున ఉపాధి కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. చేర్యాల నకాషీ చిత్రకళ, పోచంపల్లి చేనేత, పట్టు వస్త్రాల స్టాళ్లను ఏర్పాటు చేసే దిశగా కళాకారులను ప్రోత్సహించాలని సూచించారు. సవరణలతో కూడిన మాస్టర్ ప్లాన్ పై సమీక్ష అనంతరం సీఎంకు సమర్పించి వెంటనే పనులను ప్రారంభించనున్నట్లు మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతం

(మొదటిపేజీ తరువాయి)


దేశ ఆర్థికస్థితి దెబ్బతిన్న కాలంలో నాటి ప్రధాని పీవీ నరసింహారావు దూరదృష్టితో ఆలోచించారు. పారిశ్రామిక విధానంలో సరళీకృత విధానాలు తీసుకొచ్చి ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టారు. ప్రపంచంతో పోటీ పడేలా విధి విధానాలు రూపొందించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు మంత్రి శ్రీధర్ బాబు గొప్ప ఆలోచన చేశారు. ఆయనకు నా అభినందనలు. పాలసీ డాక్యుమెంట్ లేకుండా ఏ రాష్ట్రం అభివృద్ధి సాధించదు. అందుకే తాజా పాలసీని ప్రభుత్వం తీసుకొచ్చింది. గత ప్రభుత్వ విధానాలను కొనసాగిస్తూనే... కొత్త పాలసీని ముందుకు తీసుకెళ్తాం. ప్రభుత్వం అనేది నిరంతర ప్రక్రియ.. అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజకీయాలు లేవని రేవంత స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోంది. మంచి పనులు ఎవరు చేసినా వాటిని కొనసాగిస్తాం. రాష్ట్ర ప్రయోజనానికి విఘాతం కలిగించే అంశాలపై చర్యలు తీసుకునే విషయంలో వెనకాడబోం. ప్రస్తుతం చదివిన చదువుకు, పారిశ్రామిక అవసరాలకు మధ్య అంతరం ఏర్పడిరది. అందుకే రాష్ట్రంలోని 65 ఐటీఐలను అధునాతన టెక్నాలజీ సెంటర్లుగా మార్చాం. టాటా ఇనిస్టిట్యూట్‌తో కలిసి వాటిని రూ.2 వేల 400 కోట్లతో ఆధునీకరిస్తున్నాం. పూర్తి అధ్యయనం తరువాత యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసాం. ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం అందించేలా యువతకు శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడిరచారు. యూనివర్సిటీ నిర్వహణకు పారిశ్రామిక వేత్తల నుంచి రూ.300 కోట్ల నుంచి రూ.500 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయబోతున్నాం. వీటిని యూనివర్సిటీ నిర్వహణకు ఖర్చు చేసేలా ప్రభుత్వం విధి విధానాలు ఖరారు చేసింది. ప్రభుత్వం చేస్తున్న ఈ పని రాజకీయ ప్రయోజనాల కోసం కాదు' అని సీఎం పేర్కొన్నారు. రైతన్నలు వ్యవసాయాన్ని వదలవద్దని సీఎం రేవంత్ కోరారు. కాంగ్రెస్ వచ్చాక వ్యవసాయాన్ని పండగ చేసి చూపించినట్లు చెప్పారు. 'రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసి వ్యవసాయం పండగ అని నిరూపించాం. అయినా



వ్యవసాయం ద్వారా వచ్చిన ఆదాయం రైతుల కుటుంబాలకు సరిపోవడంలేదు. తెలంగాణ రైతాంగానికి ఈ వేదికగా విజ్ఞప్తి చేస్తున్నా. వ్యవసాయాన్ని వదలొద్దు.. అగ్రికల్చర్ అనేది మన కల్చర్.. వ్యవసాయం చేసే వాళ్లు వ్యవసాయం చేస్తూనే కుటుంబ సభ్యులను ఉపాధి అవకాశాలవైపు మళ్లించండి. వ్యాపారాల్లో రాణించేలా తీర్చిదిద్దండి. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నాం. ఫ్యూచర్ సిటీలో లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఫార్మా ఏర్పాటు చేస్తాం. మూసీ అంటే మురికి కూపం కాదు. మూసీని మ్యాన్ మేడ్ వండర్‌గా తీర్చిదిద్దుతాం. మా ప్రభుత్వం గత ప్రభుత్వంలా గడీల మధ్య లేదు. ప్రజల కోసమే పని చేసే సర్కారిది. ప్రజలకు ఎప్పుడూ తలుపులు తెరిచే ఉంటాయి. అందరి సలహాలు, సూచనలు స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాం అని రేవంత్ తెలిపారు. స్వయంసహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేసే ప్రయత్నం చేస్తున్నాం. శిల్పారామంలో 3 ఎకరాల స్థలంలో స్వయం సహాయక మహిళల ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం సదుపాయం కల్పిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో నిర్వహణ మహిళల చేతుల్లోపెట్టాం. మహిళా సంఘాలకే స్కూల్ యూనిఫామ్ కుట్టు పని బాధ్యతలు ఇచ్చాం. యూనిఫామ్ ధరను రూ.25 నుంచి రూ.75 చేసి ఆడబిడ్డలను ఆర్థికంగా ఆదుకుంటున్నాం. తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలిసారి ఎంఎస్‌ఎంఈల పాలసీని విడుదల చేసినట్లు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఎంఎస్‌ఎంఈల పాలసీ విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే కాలంలో ఎంఎస్‌ఎంఈల్లో సాంకేతికతను వాడుకోవాలి. ఎంఎస్‌ఎంఈలను కాపాడుకోవాలని రాహుల్ గాంధీ కోరారు. ఎక్కువ స్థాయిలో ఉపాధి కల్పిస్తున్న రంగం ఎంఎస్‌ఎంఈలు. ఈ పరిశ్రమలకు చెందిన 120 మంది ప్రముఖుల నుంచి సలహాలు, సూచనలు తీసుకున్నాం. హైదరాబాద్‌తోపాటు ఇతర జిల్లాలు సమానంగా అభివృద్ధి చెందాలన్నదే మా ప్రభుత్వ విధానం. మన రాష్ట్రం వన్ ట్రిలియన్ ఎకానమీ చేరుకోవాలని సీఎం సంకల్పించారు. పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేస్తాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మౌలిక వసతులతో ఫ్యాక్టరీస్ ఏర్పాటు చేస్తాం. కొత్తగా క్లస్టర్లను ఏర్పాటు చేస్తున్నాం. కేంద్రం నుంచి ఆర్థిక సాయం పొందేందుకు సాంప్రదాయ, ప్రత్యామ్నాయం మార్గాలు చూశాం. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఆర్థిక పురోభివృద్ధిలో ఎంతో కీలక పాత్ర పోషిస్తాయి. రాష్ట్రం నుంచి అంతర్జాతీయ స్థాయిలో ఎగుమతులు జరిగేలా అందుబాటులోకి తీసుకొచ్చాం అని తెలిపారు. రాహుల్ గాంధీ ఆలోచనలతోనే ఎంఎస్‌ఎంఈ నూతన పాలసీ తీసుకొచ్చాం. చాలా రాష్ట్రాల్లో ఎంఎస్‌ఎంఈలు మూతపడ్డాయి. ఇక్కడ ఇతర రాష్ట్రాలకు విభిన్నంగా రూపొందించారు. ఎంఎస్‌ఎంఈ పాలసీ రూపొందించిన శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు. ఆర్థిక వ్యవస్థ పటిష్ఠత కోసం ఎంఎస్ఎఈలు కీలకం. దేశ జీడీపీకి, రాష్ట్ర జీడీపీకి ఎంఎస్‌ఎంఈ ఎంతో తోడ్పడుతుంది. దాదాపు రూ. 80వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు బహుళ జాతి కంపెనీలు ముందుకు వచ్చాయి. భారీ పరిశ్రమలకు ఎంఎస్‌ఎంఈల నుంచి పలు ఉత్పత్తులు ఎగుమతి అవుతాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు.

## నా హయాంలో
# భారత్‌తో బంధం బలోపేతం

- రక్షణ, సహకారరంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యం
- అమెరికా వస్తున్న మోడీతో తప్పకుండా భేటీ అవుతా
- మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి ట్రంప్ వెల్లడి
- అధ్యక్ష పదవికి పోటీ చేయడం ప్రమాదకరమని వ్యాఖ్య



**వాషింగ్టన్, సెప్టెంబర్ 18 :** తాను దేశాధ్యక్షుడిగా ఉన్న హయాంలో ఇరు దేశాల మధ్య నెలకొన్న సంబంధాలు మరింత పటిష్టమయ్యాయని మాజీ అధ్యక్షుడు ట్రంప్ అన్నారు. మరీ ముఖ్యంగా రక్షణ, వ్యూహాత్మక సహకార రంగాల్లో చోటు చేసుకున్న పురోగతిని ట్రంప్ ఈ సందర్భంగా వివరించారు. ఆ క్రమంలో చైనా ప్రభావాన్ని తగ్గించేందుకు తాము చేసిన ప్రయత్నాలను సైతం వివరించారు. వివిధ సందర్భాల్లో వాణిజ్య వివాదాలు నెలకొన్నప్పటకీ.. క్వాడ్ తరహా కార్యక్రమాల ద్వారా లోతైన భద్రతా సహకారాన్ని పెంపొందించడంలో ఇరు దేశాల మధ్య భాగస్వామ్యం పటిష్టంగా ఉందని ట్రంప్ వెల్లడిరచారు. మరికొద్ది రోజుల్లో యూఎస్ పర్యటనకు రానున్న భారత్ ప్రధాని నరేంద్ర మోదీతో భేటి కానున్నట్లు రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి, ఆ దేశ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. మిచిగాన్‌లోని ఫ్లింట్ నగరంలో భారత్‌-అమెరికా సంబంధాలపై మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ ఒక అద్భుతమని ఆయన అభివర్ణించారు. వచ్చే వారం యూఎస్ వస్తున్న ఆయన తనను కలుస్తారని తెలిపారు. అయితే ప్రధాని మోదీతో తాను ఎక్కడ భేటీ అయ్యేది మాత్రం ట్రంప్ వివరించ లేదు. 2017 నుంచి 2021 మధ్య తాను అమెరికా అధ్యక్షుడిగా ఉన్నానని.. ఆ సమయంలో భారత్, అమెరికా సంబంధాలను డోనాల్డ్ ట్రంప్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అలాగే యూఎస్‌లోని హ్యూస్టన్‌లో భారత ప్రధాని 'హౌడీ మోడీ' కార్యక్రమాన్ని నిర్వహిస్తే.. గుజరాత్‌లో 'నమస్తే ట్రంప్' కార్యక్రమాలను నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. మరోవైపు డెమోక్రటిక్ పార్టీ నాయకుడు, అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్‌తోపాటు అదే పార్టీకి చెందిన బరాక్ ఒబామాతో సైతం ప్రధాని మోదీ సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నారు. గతేడాది అమెరికా పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీకి అమెరికా అధ్యక్ష భవనం ఘన స్వాగతం పలికిన సంగతి తెలిసిందే. సెప్టంబర్ 21 నుంచి 23 వరకు భారత ప్రధాని అమెరికాలో పర్యటించనున్నారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ పర్యటనలో భాగంగా డెలావేర్‌లో జరగనున్న క్వాడ్ సదస్సుకు ప్రధాని మోదీ హాజరుకానున్నారు. ఆ మరునాడు లాంగ్ ఐలాండ్‌లో నిర్వహించే మోదీ, యూఎస్ ప్రొగ్రస్ టు గెదర్ కార్యక్రమంలో పాల్గొనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు భారీగా ప్రవాసీ భారతీయులు దరఖాస్తు చేసుకున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ యూఎస్ పర్యటనలో భాగంగా పలు కంపెనీల సీఈవోలతో ప్రధాని భేటీ కానున్నారు. అలాగే ఐక్యరాజ్య సమితిలో సైతం ప్రధాని మోదీ ప్రసంగించ నున్నారు. ఈ ఏడాది నవంబర్‌లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. రిపబ్లిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికల బరిలో నిలిచారు. అయితే ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ట్రంప్‌పై ఇప్పటి వరకు రెండు సార్లు హత్యాయత్నం జరిగింది. వాటి నుంచి ఆయన తృటిలో తప్పించుకున్న సంగతి తెలిసిందే. డొనాల్డ్ ట్రంప్ పై మరోసారి హత్యాయత్నం జరగడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటన తర్వాత.. ఆయన తొలిసారి ప్రచారం నిమిత్తం బయటకు వచ్చారు. ప్రచారంలో పాల్గొన్న ట్రంప్.. అధ్యక్ష పదవికి పోటీ చేయడంపై కీలక వ్యాఖ్యలు చేశారు. వేలాది మంది మద్దతుదారులతో కలిసి ఈవెంట్‌ను నిర్వహించడం గొప్ప అనుభవం. కానీ, కార్ రేసింగ్, బుల్‌రైడ్‌లో పాల్గొనడం ఎంత ప్రమాదకరమో... అదే మాదిరిగా అధ్యక్ష రేసులోకి దిగడం కూడా అంతే ప్రమాదకరం. అధ్యక్షుడు అవుతారని అనుకున్నవారిపైనే ఇలాంటి దాడులు జరుగుతున్నాయని మించిగాన్‌లో ఏర్పాటు చేసిన ప్రచారంలో పాల్గొన్న ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా.. ఇటీవల ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్ బీచ్‌లోని తన గోల్ఫ్ కోర్టులో ట్రంప్ ఆడుతుండగా.. ఆయన సవిరీపంలో దుండగుడు భారీ రైఫిల్‌తో సంచరించడం సంచలనం సృష్టించింది. ట్రంప్‌పై మరోసారి హత్యాయత్నం జరిగిందంటూ సీక్రెట్ సర్వీస్ అధికారులు ప్రకటించారు. అయితే.. ఈ ఘటనలో ట్రంప్‌కు ప్రమాదం తప్పింది. ఈ ఘటనపై అధికారులు సమగ్ర దర్యాప్తు చేపట్టారు. ట్రంప్‌పై జరిగిన ఈ హత్యాయత్న ఘటనపై డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి కమలా హారిస్ స్పందించిన సంగతి తెలిసిందే. ఆయన క్షేమంగా ఉన్నట్లు సమాచారం అందిందని.. అమెరికాలో హింసకు తావులేదని పేర్కొన్నారు. అంతేకాకుండా.. ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. అధ్యక్షుడు జో బైడెన్ కూడా స్పందించారు. ట్రంప్‌పై కాల్పులకు యత్నించిన నిందితుడు ర్యాన్ వెస్లీ రౌత్‌ను సీక్రెట్ సర్వీస్ సిబ్బంది అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. అయితే..గత జులైలో రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి అయిన ట్రంప్ పెన్సిల్వేనియాలోని బట్లర్ పట్టణంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తుండగా థామస్ మాథ్యూ క్రూక్స్ అనే యువకుడు కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. నాడు ట్రంప్ కుడి చెవి పైభాగం నుంచి తూటా దూసుకువెళ్లింది.



## మంత్రులు విధిగా గాంధీభవన్ రావాల్సిందే

**షెడ్యూలు ఖరారు చేస్తున్న పిసిసి చీఫ్**

**హైదరాబాద్, సెప్టెంబర్ 18 :** రాష్ట్ర మంత్రులకు సంబంధించి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సరికొత్త నిర్ణయం తీసుకున్నారు. ఇకపై వారానికి రెండు రోజులు మంత్రులు గాంధీభవన్‌కు వచ్చేలా ప్రణాళిక రూపొందించారు. ఆ మేరకు విధి విధానాలను, మంత్రుల షెడ్యూల్‌ను రూపొందించాలని గాంధీ భవన్ సిబ్బందికి టీపీసీసీ చీఫ్ ఆదేశాలు జారీ చేశారు. టీపీసీసీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంత్రులు ప్రతి వారంలో రెండుసార్లు గాంధీ భవన్ రావాలని ఆయన సూచించారు. ప్రతి బుధ, శుక్రవారాలలో ఒక్క మంత్రి.. గాంధీ భవన్‌కు రావాలని మహేష్ సూచించారు. వచ్చే శుక్రవారం నుంచి గాంధీ భవన్‌కు మంత్రుల రాక ప్రారంభంకానున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. తెలంగాణ పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన మహేష్ ముందు పెద్ద సవాలే ఉంది. త్వరలో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. తాము ప్రజా పాలనను అందిస్తున్నామని.. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని కాంగ్రెస్ చెబుతోంది. మరోవైపు కాంగ్రెస్ పాలనపై ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతలు దుమ్మెత్తిపోస్తున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడం మహేష్ ముందున్న అతిపెద్ద సవాల్‌గా చెప్పుకోవచ్చు. ఇకపోతే పార్టీలో సీనియర్ నేత మహేష్ కుమార్‌కు టీపీసీసీ చీఫ్ పదవి వరించింది. మహేష్‌కు నాలుగు దశాబ్దాలుగా పైగా కాంగ్రెస్ పార్టీతో అనుబంధం ఉంది. ఎలాంటి పదవులు ఆశించని వ్యక్తి ఆయన. అందరినీ కలుపుకుంటూ పోతూ అధిష్టానం తనకు అప్పగించిన పనులను చేసుకుంటూ వెళ్తుంటారు. టీపీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్‌ను కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించడంతో ఆయన ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణలో బీసీ ఓటర్లు ఎక్కువగా ఉండటం.. ఈ మధ్య కాలంలో బీసీ నినాదం ఎక్కువ వినిపిస్తుండటంతో.. బీసీ సామాజిక వర్గానికి చెందిన మహేశ్ కుమార్ గౌడ్‌కు పీసీసీ పదవి దక్కింది.

## హిందీ దినోత్సవానికి కలెక్టర్‌కు ఆహ్వానం



**ఆదిలాబాద్:** జాతీయ భాష హిందీ దినోత్సవ పక్షోత్సవాలు భాగంగా ఈ నెల 20న శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగే హిందీ వారోత్సవ ముగింపు కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా పాల్గొని హిందీ భాషను, జిల్లాలో పనిచేస్తున్న హిందీ ఉపాధ్యాయులను ప్రోత్సహించి హిందీ భాషాభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ రాజర్షి శాను హిందీ భాష సేవా సమితి జిల్లా అధ్యక్షులు సుకుమార్ పెట్కులే, హిందూ ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షులు గుజరాతి ప్రమోద్ ఖత్రితో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో హిందీ దినోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను అందించారు. హిందీ భాష సేవా సమితి చేపడుతున్న కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రశంసించారు. తప్పకుండా కార్యక్రమంలో తన వీలుని చూసి పాల్గొంటానని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందీ భాష సేవా సమితి కోశాధికారి చంద్రశేఖర్ అంబేకర్ తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జునను 400 కోట్లు డిమాండ్

- ఇవ్వనందుకే ఎన్ కన్వెన్షన్ కూల్చివేత
- ఆనంద కన్వెన్షన్ ఎందుకు కూల్చలేదు
- వివేక్ ఫామ్‌హౌజ్‌ను కూల్చే దమ్ముందా
- బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆరోపణ



**హైదరాబాద్, సెప్టెంబర్ 18 :** సినీ నటుడు అక్కినేని నాగార్జున రూ.400 కోట్లు అడిగితే ఇవ్వనందుకే ఎన్ కన్వెన్షన్ కూలగొట్టారని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సంచలన ఆరోపణలు చేశారు. బుధవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎఫ్‌టీఎల్ జోన్‌లో ఉందని నాగార్జునకు సంబంధించిన ఎన్ కన్వెన్షన్‌ను కూలగొట్టారు. అయితే హిమాయత్ సాగర్‌లో ఆనంద కన్వెన్షన్ ఉంది. ఎన్ కన్వెన్షన్ కూలగొట్టిన ఈ మొగోడు, సిపాయి, హైదరాబాద్‌లోని చెరువులను రక్షించే రక్షడు రేవంత్ రెడ్డి ఆనంద కన్వెన్షన్‌ను ఎందుకు కూలగొట్టడం లేదని ప్రశ్నించారు. ఇండస్ట్రీలో నడుస్తున్న టాక్ ఏంటంటే నాగార్జున రూ.400 కోట్లు ఇవ్వనందుకే కూల్చివేస్తున్నారనే చర్చ జరుగుతుందన్నారు. ఆనంద కన్వెన్షన్ వాళ్లు ముడుపులు ముట్ట చెప్పినందుకే కూల్చలేదని ఆరోపించారు. మాదాపూర్‌లోని సున్నం చెరువు దగ్గర దళిత బిడ్డలు ఇండ్లు కూలగొట్టావు. మహబూబ్‌నగర్‌లో కూలగొట్టావు. కానీ గండిపేట చెరువులో 18 ఎకరాల్లో కట్టిన మీ కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్ చెరువును ఆక్రమించి ఫాంహౌజ్, గోల్ఫ్ కోర్స్ నిర్మిస్తే ఎందుకు కూలగొట్టవని సూటిగా ప్రశ్నించారు. వారి కాంపౌండ్ వాల్ ముట్టుకునే దమ్ముందా అని నిలదీశారు. పేదల ఇండ్లు కూల్చేందుకు రంగనాథ్‌కు, సీఎం బుల్డోజర్లు దొరుకుతవి. కానీ, వివేక్ ఇంటిని ముట్టుకోవడానికి దొరుకవా అని ప్రశ్నించారు. పేదలకు ఒక నీతి, మీడియా అధిపతులకు, పారిశ్రామిక వేత్తలకు ఇంకో నీతా అని నిలదీశారు. ప్రజలు కాంగ్రెస్ పాలనపై ఆలోచన చెయ్యాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల నుంచి దృష్టి మరల్చేందుకే హైడ్రా కూల్చివేతలకు తెరలేపిందని విమర్శించారు. తెలంగాణలో దరిద్రపు పాలన నడుస్తోందని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఈ సందర్భంగా వ్యాఖ్యలు చేశారు. ఇచ్చిన హామీలు చర్చకు రావొద్దనే రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. సునీల్ కనుగోలు స్క్రిప్ట్ ప్రకారమే తిట్ల పురాణం... హైడ్రా డ్రామాలు అంటూ విరుచుకుపడ్డారు. ఇందిరమ్మ రాజ్యంలో అవినీతి కుటుంబ పాలన, దందాలు నడుస్తున్నాయన్నారు. పార్టీ ఫిరాయింపులపై రాహుల్ గాంధీది ఒక విధానం... రేవంత్ రెడ్డికి ఇంకో విధానమా అని ప్రశ్నించారు. హైడ్రా పేరుతో భయపెట్టి వసూళ్ల దందా చేస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్‌కు బ్రాండ్ అంబాసిడర్ అంటూ దుయ్యబట్టారు. ఫ్యూచర్ సిటీ పేరిట రియల్ ఎస్టేట్ దందా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పాలన నడుస్తలేదని... ప్రతిపక్ష ఎమ్మెల్యేల మీద కేసులు పెడుతున్నారన్నారు. కేసీఆర్, కేటీఆర్‌తో పాటు తమ నాయకుల వ్యక్తిత్వాల మీద సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్‌లు పెడుతున్నారన్నారు. రేవంత్ టీమ్లో ఉండి ఫేక్ న్యూస్‌లు పెడుతున్న వారిని కేసీఆర్, కేటీఆర్ వదిలిపెట్టినా తాను వదిలి పెట్టనని బాల్కసుమన్ హెచ్చరించారు.



## జానీమాస్టర్‌పై ఫోక్సో కేసు నమోదు

- పరారీలో ఉన్న డ్యాన్స్ మాస్టర్
- బృందాలుగా గాలిస్తున్న పోలీసులు
- జానీది లవ్ జిహాదీ కేసన్న బిజెపి మహిళామోర్చా

**హైదరాబాద్, సెప్టెంబర్ 18 :** జానీ మాస్టర్ పై పోక్సో యాక్ట్ కింద కేసు నమోదైంది. ఇప్పటికే బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు ప్రకటనను పోలీసులు రికార్డ్ చేసినట్లుగా తెలుస్తోంది. మైనర్‌గా ఉన్న సమయంలోనే జానీ ముంబై హోటల్‌లో తనపై అత్యాచారం చేసినట్లుగా బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. దీంతో పోలీసులు జానీ కేసులో ఎఫ్ఐఆర్‌లో పోక్సో చట్టాన్ని నమోదు చేశారు. ప్రస్తుతం పరారీలో ఉన్న జానీని పట్టుకునేందుకు పోలీసులు కొన్ని బృందాలుగా విడిపోయి గాలిస్తున్నట్లుగా తెలుస్తోంది. ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అలియాస్ షేక్ జానీ బాషాపై అత్యాచారం కేసు నమోదైంది. మహిళపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డారంటూ ఫిర్యాదు అందడంతో రాయదుర్గం స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేశారు. సెక్షన్ 376తో పాటు క్రిమినల్ బెదిరింపు (506), గాయపరచడం(323) క్లాజ్ (2) సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. లైంగికంగా వేధిస్తున్నారంటూ ఓ జూనియర్ డ్యాన్సర్ ఫిర్యాదు చేసింది. అత్యాచారంతో పాటు బెదిరించి కొట్టాడంటూ బాధితురాలు ఫిర్యాదులో ఆరోపించింది. ఫిర్యాదు చేసిన యువతి వయసు 21 సంవత్సరాలు అని తెలిసింది. గత కొంతకాలంగా తనపై జానీ మాస్టర్ లైంగిక దాడులకు పాల్పడుతున్నాడని పేర్కొంది. ఘటన నార్సింగి పరిధిలో జరగడంతో కేసుని అక్కడికి బదిలీ చేశారు. ఔట్ డోర్ షూటింగులలో తనపై అత్యాచారం చేశాడని యువతి పేర్కొంది. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి నార్సింగ్ పోలీస్ స్టేషన్‌కి కేసును ట్రాన్స్‌ఫర్ చేశారు. ఇప్పుడీ కేసు అనేక మలుపులు తిరుగుతోంది. దీనిపై టాలీవుడ్‌లో రకరకాలుగా వార్తలు వైరల్ అవుతున్నాయి. మరోవైపు జానీ మాస్టర్ కేసుపై 'బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి లవ్ జిహాద్' ఆరోపణలు చేశారు. ముస్లిం యువకులు హిందూ అమ్మాయిలను ప్లాన్ ప్రకారం ట్రాప్ చేస్తున్నారు. మతం మార్చుకుని పెళ్ళి చేసుకోవాలని జానీ బాధితురాలని వేధించాడు. బాధితురాలు మైనర్‌గా ఉన్నప్పటి నుంచే జానీ వేధిస్తున్నాడని ఫిర్యాదులో తెలిపింది. బాధిత అమ్మాయికి న్యాయం జరిగేవరకు బీజేపీ అండగా ఉంటుందని బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి వెల్లడించారు.

## తెలుగు రాష్ట్రాలకు యువ ఐపీఎస్‌ల కేటాయింపు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 18 :** రెండు తెలుగు రాష్ట్రాలకు యువ ట్రైనీ ఐపీఎస్‌లను కేటాయిస్తూ కేంద్రం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్కు హరియాణాకు చెందిన దీక్ష, తమిళనాడుకు చెందిన సుష్మిత, ఏపీకి చెందిన బొడ్డు హేమంత్ , మనీషా వంగల రెడ్డిలను కేటాయించింది.తెలంగాణకు జమ్మూకశ్మీర్‌కు చెందిన మనన్ భట్ , తెలంగాణకు చెందిన రుత్విక్ సాయి కొట్టే, సాయి కిరణ్, ఉత్తర ప్రదేశ్‌కు చెందిన యాదవ్ వసుంధరను కేటాయించారు.



## వరద బాధితులకు కుమారి ఆంటీ సాయం

### సిఎం రేవంత్‌కు 50వేల విరాళం అందచేత

**హైదరాబాద్, సెప్టెంబర్ 18 :** కుమారీ ఆంటీ.. ఈపేరు పరిచయమక్కర్లేదు. హైదరాబాద్‌లో రోడ్ సైడ్ ఫుడ్ స్టాల్ పెట్టుకుని బిజినెస్ చేసుకుంటూ సోషల్ మీడియా పుణ్యమా అని ఒక్కసారిగా ఫేమస్ అయిపోయారు. ఆమె కూడా వరదబాధితు సమస్యలు చూసి చలించారు. తనవంతుగా సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ మధ్య కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం, వరంగల్ సహా చాలా జిల్లాలు చిగురుటాకులా వణికిన విషయం తెలిసిందే. దీంతో భారీగా నష్టం వాటిల్లింది. వందల సంఖ్యలో నిరాశ్రయులయ్యారు. వారిని ఆదుకునేందుకు ప్రముఖులు, కార్పొరేట్ కంపెనీలు ముందుకు వచ్చారు. అదే సమయంలో కుమారీ ఆంటీ కూడా తన వంతు సాయం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నివాసంలో ఆమె బుధవారం కలిశారు. ఆ సమయంలో ఆమె వెంట కుటుంబ సభ్యులు ఉన్నారు. అనంతరం వరద బాధితుల సహాయార్థం సీఎంఆర్ఎఫ్‌కు రూ.50 వేలను విరాళంగా అందించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆమెను అభినందించారు. కుమారీ ఆంటీ సాయంపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## నల్లగొండ బీఆర్ఎస్ కార్యాలయం కూల్చేయండి

### అనుమతి లేకుండా నిర్మించడంపై హైకోర్టు ఆగ్రహం




**హైదరాబాద్, సెప్టెంబర్ 18 :** అనుమతి లేకుండా నిర్మించిన బీఆర్ఎస్ ఆఫీస్‌ను కూల్చేయాలని తెలంగాణ హైకోర్టు అధికారులను ఆదేశించింది. నల్గొండలోని ఆఫీస్‌ను పదిహేను రోజుల్లో నేల మట్టం చేయాలని స్పష్టం చేసింది. నల్గొండలో ఉన్న బీఆర్ఎస్ ఆఫీస్‌ను రెగ్యులరైజ్ చేసేలా అధికారులను ఆదేశించాలన్న పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. అనుమతి తీసుకోకుండా ఆఫీస్ కట్టి... ఇప్పుడు రెగ్యులరైజ్ చేయాలని అడగడం ఏంటని ప్రశ్నించింది. అనుమతులు లేకుండా అక్రమంగా కట్టిన ఆఫీస్‌ను 15 రోజుల్లో కూల్చేయాలని స్పష్టం చేసింది. దీంతోపాటు దానికి అయ్యే ఖర్చును నష్టపరిహారం రూపంలో లక్షరూపాయలను బీఆర్ఎస్ పార్టీ చెల్లించాలని తేల్చి చెప్పింది. నల్గొండలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని 15 రోజుల్లోగా కూలగొట్టాలని హైకోర్టు ఆదేశించింది. పార్టీ కార్యాలయాన్ని రెగ్యులర్ చేసే విధంగా మున్సిపల్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. పార్టీ కార్యాలయం కట్టిన తర్వాత ఏ రకంగా అనుమతిస్తారని హైకోర్టు ఈ పిటిషన్ పై విచారణ సందర్భంగా సూటిగా ప్రశ్నించింది. కట్టకముందు అనుమతి తీసుకోవాలి కానీ కట్టిన తర్వాత ఎలా అనుమతి తీసుకుంటారని హైకోర్టు పిటిషనర్‌ను అడిగింది. 15 రోజుల్లో పార్టీ కార్యాలయాన్ని కూలగొట్టాలని హైకోర్టు ఆదేశించింది. నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ కూల్చివేతకు గత నెల తాత్కాలికంగా బ్రేక్‌పడింది. ఆగస్టు 11లోగా పార్టీ ఆఫీస్ కూల్చివేయాలని జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులకు డెడ్‌లైన్ పెట్టిన సంగతి తెలిసిందే. అయితే నెల రోజులు అవుతున్నా పార్టీ ఆఫీస్ కూల్చివేతపై అధికారుల నుంచి ఎలాంటి కదలిక లేదు. పార్టీ ఆఫీస్?ను టచ్?చేస్తే అంతుచూస్తామని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్?రెడ్డి సైతం హెచ్చరించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య పార్టీ ఆఫీస్ వివాదం పెద్ద రాజకీయ దుమారం రేపింది. పార్టీ బిల్డింగ్‌కు మున్సిపల్ పర్మిషన్ లేదని, దాన్ని కూల్చేయాలని డీటీసీపీ కమిటీ సిఫార్సు చేసింది. బీఆర్ఎస్ నాయకత్వం హైకోర్టును ఆశ్రయించింది. రెగ్యులరైజేషన్ పర్మిషన్ లేనందున దీనికి ప్రత్యామ్నాయం మార్గం చూపాలని హైకోర్టు డైరెక్షన్ ఇచ్చిందని మున్సిపల్ కమిషనర్ ముసాక్ అహ్మద్ అప్పట్లో?తెలిపారు. దీంతో అప్పటికి పార్టీ ఆఫీస్ కూల్చివేత ఆగిపోయింది.

## రాష్ట్రంలో ఏ పార్టీ కార్యాలయాలకు అనుమతుల్లేవు

### బీఆర్ఎస్ ఆఫీస్ కూల్చివేతపై సుప్రీంకు వెళతాం : కంచర్ల



**నల్లగొండ, సెప్టెంబర్ 18 :** నల్లగొండలోని బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌ను కూల్చేయాలన్న హైకోర్టు ఆదేశం పై మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి స్పందించారు. హైకోర్టు ఆదేశాలను గౌరవిస్తామని చెప్పారు. అలాగే ఇచ్చిన ఆదేశంపై అప్పీల్‌కు వెళ్తున్నాం. అవసరమైతే సుప్రీం కోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. కూల్చేస్తుంటే చూస్తూ ఊరుకోం. రాష్ట్రంలో ఏ పార్టీ కార్యాలయానికి అనుమతి లేదన్నారు. కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయకక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూల్చడమే పనిగా పెట్టుకుంది. కూల్చడం కాదు నిలబెట్టడం నేర్చుకుంటే మంచిదని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల నుంచి దృష్టి మరల్చేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతుం న్నారు. ఎన్నిక కుట్రలు చేసిన ప్రజాస్వామ్యయుతంగా పోరాడుతామన్నారు.



## రెండోరోజు కూడా కొనసాగిన గణేశ్ నిమజ్జనం

- భారీగా తరలిచ్చిన వినాయక విగ్రహాలు
- పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్‌తో ఇక్కట్లు

**హైదరాబాద్, సెప్టెంబర్ 18 :** ట్యాంక్ బండ్ వద్ద గణేశ్ నిమజ్జనాలు వరుసగా రెండోరోజు బుధవారం కూడా కొనసాగాయి. నిమజ్జనం కోసం వచ్చిన వాహనాలతో ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాల్లో భారీగా వినాయక విగ్రహాలు నిలిచిపోయాయి. బషీర్‌బాగ్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు గణనాథులు నిలిచిపోయాయి. బర్కత్‌పుర ఆర్టీసీ క్రాస్ రోడ్ వరకు వినాయక విగ్రహాలు బారులు తీరాయి. ఈ క్రమంలో సాధారణ ట్రాఫిక్‌ను అనుమతించేందుకు అధికారులు ప్రయత్నించారు. నారాయణగూడ నుంచి ట్యాంక్ బండ్ వైపు వచ్చే గణనాథులను వన్ వేలో అధికారులు అనుమతించారు. ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా, ట్యాంక్ బండ్ వద్ద నిమజ్జనాలు జరుగుతున్నాయి. నిమజ్జనం కోసం అర్ధరాత్రి నుంచి వినాయక విగ్రహాలు బారులు తీరాయి. బుధవారం మధ్యాహ్నంలోపు నిమజ్జనాలు పూర్తికానున్నాయని పోలీసులు తెలిపారు. ఇప్పటివరకు 1లక్ష 3500 గణనాథులు నిమజ్జనం అయ్యాయి. అత్యధికంగా మూసాపేట ఐడియల్ చెరువులో 26,546 గణనాథుల నిమజ్జనం జరిగింది. ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ మార్గం వద్ద 4730, నెక్లెస్ రోడ్ 2360, పీపుల్స్ ప్లాజా 5500, అల్వాల్ కొత్తచెరువులో 6221 వినాయకులను అధికారులు నిమజ్జనం చేశారు. గ్రేటర్‌లో మొత్తంలో 71 ప్రాంతాల్లో నిమజ్జనాల కోసం అధికారులు ఏర్పాట్లు చేశారు. మరోవైపు ట్యాంక్ బండ్ వద్ద గణెళిష్ నిమజ్జన కోలాహలం కొనసాగుతోంది. సెక్రెటేరియట్, తెలుగు తల్లి ఫ్లై ఓవర్, టెలిఫోన్ భవన్, లక్డికాపూల్ వరకు నిమజ్జనం కోసం విగ్రహాలు బారులు తీరాయి. జీహెచ్ఎంసీ కార్యాలయం నుంచి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి నిమజ్జన ప్రక్రియను పరిశీలించారు. బల్దియా కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించారు. అలాగే అత్యాధునికమైన యంత్రాలతో హుస్సేన్ సాగర్ క్లీనింగ్ పనులు మొదలయ్యాయి. దాదాపు 5 వేల మంది పారిశుద్ధ్య కార్మికులతో హుస్సేన్ సాగర్ చుట్టూ జీహెచ్ఎంసీ క్లీనింగ్ పనులు చేపట్టింది. కాగా.. వినాయక నిమజ్జనాలు ఆలస్యం అవుతుండటంతో పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ స్వయంగా రంగంలోకి దిగారు. మోజంజాహి మార్కెట్ వద్దకు సీపీ చేరుకున్నారు. మోజంజాహి కూడలి మూడు మార్గాల్లో భారీగా గణనాథులు బారులు తీరాయి. పోలీస్ అధికారులు గణపతులను వేగంగా నిమజ్జనాలకు పంపుతున్నారు. నిన్న మంగళవారం కావడంతో అర్ధరాత్రి దాటిన తర్వాత వినాయకులను నిమజ్జ నాలకు భక్తులు తరలిస్తున్నారు.



## జమిలి ఎన్నికలకు మేం వ్యతిరేకం

### ఎంఐఎం నేత అసదుద్దీన్ ప్రకటన

**హైదరాబాద్, సెప్టెంబర్ 18 :** జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సంబంధించి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రూపొందించిన నివేదికను మంత్రి వర్గం ఆమోదించిన నేపథ్యంలో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌ను పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్టు ప్రకటించారు. ఈ విధానం ఇది ఫెడరలిజాన్ని నాశనం చేస్తుందని ఆరోపించారు.రాజ్యాంగం ప్రాథమిక నిర్మాణంలో భాగమైన ప్రజాస్వామ్యాన్ని ఇది రాజీ చేస్తుందని విమర్శించారు. ప్రధాని మోదీ, అమిత్ షాకు తప్ప.. ఎవరికీ బహుళ ఎన్నికలు సమస్య కాదని పేర్కొన్నారు. ఈ అంశంపై మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జమిలి ఎన్నికలపై కేంద్ర మంత్రివర్గం ఆమోదం నేపథ్యంలో మనకు ఏకకాల ఎన్నికలు అవసరం కాదని తేల్చిచెప్పారు. తరచుగా ఆవర్తన ఎన్నికలు ప్రజాస్వామ్య జవాబుదారీతనాన్ని మెరుగుపరుస్తాయని ఓవైసీ పేర్కొన్నారు.



# కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తాం

## ఎక్స్ వేదికగా ఓటర్లకు రాహుల్ వినతి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 :** ఇండియా బ్లాక్‌కి ఓటు వేస్తే.. మీరు వేసే ఓటు జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తుందని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ అన్నారు. బుధవారం జమ్మూ కాశ్మీర్‌లో తొలిదశ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఓటర్లను ఉద్దేశించి పోస్టు చేశారు. 'దేశ చరిత్రలో తొలిసారి జమ్మూకాశ్మీర్ రాష్ట్ర హోదాను తొలగించి.. దాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా మార్చారు. ఇది మీ అందరి రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడమే. ఇది జమ్మూకాశ్మీర్‌ను అవమానించడమే' అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. సందర్భంగా 'మీ ప్రతి ఓటు ఇండియా బ్లాక్‌కు వేస్తే.. అది మీ హక్కులను పునరుద్ధరిస్తుంది. ఉపాధి అవకాశాల్ని కల్పిస్తుంది. మహిళలను బలపరుస్తుంది. స్త్రీలను చీకటి యుగం నుండి బయటకు తెస్తుంది.

జమ్మూకాశ్మీర్‌ని మళ్లీ సుసంపన్నం చేస్తుంది. అందుకే ఈరోజు ఇళ్లనుంచి బయటకు వచ్చి మీ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోండి. 'ఇండియా'కు ఓటు వేయండి' అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మ్మూకాశ్మీర్‌లో 90 అసెంబ్లీ స్థానాలకు మూడు దశల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ 1వ తేదీన ఇక్కడ పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్, సిపిఐ(ఎం), పాంథరిన్ పార్టీ కలిసి పోటీ చేస్తున్నాయి. ఇక పిడిపి, బిజెపి, ఇతర పార్టీలు ఎన్నికల్లో తలపడనున్నాయి.



# జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినేట్ ఓకే

- రామ్‌నాథ్ కోవింద్ కమిటీకి ఆమోదం
- రానున్న పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 :** దేశంలో జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సంబంధించి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రూపొందించిన నివేదికను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. ప్రస్తుత ఎన్డీయే సర్కారు హయాంలోనే జమిలి ఎన్నికలు అమలుచేసి చూపుతామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల స్పష్టం చేశారు. గతనెల స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రధాని మోదీ ఎర్రకోట నుంచి ప్రసంగిస్తూ జమిలి ఎన్నికల గురించి ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా ఏటా ఏదోఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నాయని, వీటి ప్రభావం దేశ పురోగతిపై పడుతోందని ఆందోళన వ్యక్తంచేశా రు. దీనినుంచి బయటపడాలంటే జమిలి ఎన్నిక లే పరిష్కారమని అన్నారు. ఈ దిశగా అన్ని రాష్ట్రాలు ముందుకురావాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఎన్డీఏ 3.0 సర్కారులోనే జమిలి ఎన్నికలు అమల్లోకి వస్తాయని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ క్రమంలోనే కోవింద్ కమిటీని వేసి నివేదకి రూపొందించారు. దీనిని ఆధారంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం జమిలీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ ఇచ్చిన నివేదికను కేబినెట్ బుధవారం మధ్యాహ్నం ఆమోదించింది. రానున్న శీతాకాల సమావేశాల్లో పార్లమెంటు ఉభయ సభల్లో బిల్లు ప్రవేశపెట్టనుంది. కేంద్ర సర్కార్ వన్ నేషన్ - వన్ ఎలక్షన్ ప్రతిపాదన కోసం రామ్‌నాథ్ కోవింద్ సహా 8 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై కమిటీ సభ్యులతో రామ్‌నాథ్ కోవింద్ చర్చించారు. ఎన్నికలకు సంబంధించి అన్ని పార్టీల అభిప్రాయాలను, రాష్ట్రాల సవాళ్లను కమిటీ పరిశీలించింది. సుదీర్ఘ చర్చోపచర్చల అనంతరం రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. జమిలీ ఎన్నికల ప్రతిపాదన 1980లో వచ్చింది. జస్టిస్ బీపీ జీవన్ రెడ్డి నేతృత్వంలోని లా కమిషన్ మే 1999లో తన 170వ నివేదికలో లోక్‌సభతో పాటు అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరగాలని అభిప్రాయపడింది. అందుకు తగినట్లే కేంద్రంలోని బీజేపీ సర్కార్ అధ్యయనానికి కమిటీ వేసి.. అన్ని వర్గాల నుంచి అభిప్రాయాలను తీసుకుంది. అంతా సానుకూలంగా తమ అభిప్రాయాలు వెల్లడించినట్లు సమాచారం. ఇకపోతే జమిలితో తరచూ ఎన్నికల నివారణతో పాటు, దేశంపై అధిక ఖర్చుల భారం తప్పనుంది.

# సీఎంగా నిర్ణయాలు తీసుకునే అధికారం మృగ్యం

- రాజీనామా చేయక తప్పని స్థితిలో కేజ్రీవాల్
- కొత్త ఎత్తుగడతో ప్రజల్లో ఇమేజ్ కోసం రాజీనామా



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 :** అన్నాహజారేను అడ్డం పెట్టుకుని అవినీతి వ్యతిరేక పోరాటంతో ఉద్భవించిన ఆప్ ఇప్పుడు అవినీత పంకంలో కూరుకు పోయింది. నేతలు జైలుకు వెళ్లారు. కేజ్రీవాల్ సైతం జైలుకు వెళ్లి ఆరు నెలల తరవాత విడుదలయ్యారు. ఇప్పుడు సిఎం పదవికి రాజీనామా చేయడంలో ఎత్తుగడ ఉంది. పరువు కాపాడుకోవడం, ప్రజల్లో సానుభూతి సంపాదించడం కోసం ఇప్పుడు కొత్త జీవితం ప్రారంభించాలి. సుప్రీం తీర్పు మేరకు ముఖ్యమంత్రిగా ఉన్నా సంతకాలు పెట్టడానికి లేదు. అధికారులతో సమీక్షించడానికి లేదు. ఓ రకంగా చెప్పాలంటే సిఎంగా అధికారం చెలయించే వీలులేదు. కండిషన్ బెయిల్ మీద ఉన్నందున ఆ మేరకే నడుచుకోవాలి. అందుకే రాజీనామా చేసి పరపతి సంపాదించాలన్న ఎత్తగతోనే రాజీనామా చయక తప్పని పరిస్థితి. ఈ క్రమంలోనే ఆప్ అధినేత కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రిగా రాజీనామా చేసి, సహచర మంత్రి ఆతిషిని ఆ పీఠంపై తాత్కాలికంగా కూర్చోబెట్టడం వెనక తెలివైన ఎత్తుగడ ఉందని గుర్తించాలి. మద్యం పాలసీ వ్యవహారంలో ఈడీ, సీబీఐ కేసుల నేపథ్యంలో ఆరు మాసాలు జైల్లో ఉన్నారు. సుప్రీం కోర్టు బెయిల్‌పై బయటకు వచ్చారు. కేసు నమోదు అయినప్పుడు గానీ, జైలులో ఉన్నప్పుడుగానీ ముఖ్యమంత్రి పీఠం వదులుకొని, ప్రజాభిమానం పొందే వరకు ఇటు చూడనని అనలేదు. బెయిల్ వచ్చాక మాత్రమే ఆ అగ్నిపరీక్షకు సిద్ధమయ్యారు. ఇప్పుడు ఆయన ముందున్న ఆప్షన్లలో ఇదే మెరుగు. ఎందుకంటే ముఖ్యమంత్రిగా కొనసాగినా సుప్రీం ఆదేశాలు ఆయన అధికారాలకు కత్తెర వేశాయి. ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లరాదని, కదపరాదని సవాలక్ష ఆంక్షలు. ఒకవైపు లెఫ్టినెంట్ గవర్నర్, రెండో వైపు ఆంక్షల పరిధుల్లో ఆయన చేయగలిగేది తక్కువ. వచ్చే ఎన్నికల్లో చెప్పుకోగలిగేది తక్కువ. పోనీ అసెంబ్లీ రద్దు చేసి ఎన్నికలకు వెళ్దామంటే అది ఆయన చేతుల్లో లేదు. రద్దు మాత్రం చెయ్యగలడు గానీ ఎన్నికలకు అనుకున్న టైమ్‌లో వెళ్లగలగడం లెఫ్టినెంట్ గవర్నర్ ఇష్టం మీద ఉంటుంది. ఆపై ఎన్నికల కమిషన్ ఇష్టంలో ఉంటుంది. కాబట్టి రాజీనామా చేసి తన భవిష్యత్తును ప్రజల చేతిలో పెట్టారు. కాబట్టి ఆయన్ని అన్యాయం గా బలిపశువు చేశారన్న ఉద్వేగం, ఆయన పదవీ త్యాగం ఎన్నికల వరకూ కొనసాగే వీలుంటుంది. ఈ లోగా ఢిల్లీ ప్రభుత్వ వైఫల్యాలు ఆయన ఖాతాలో పడవు. అదో లాభం. మళ్లీ ఎన్నికల వేళకి ఆప్ కి మెజారిటీ వచ్చినట్లయితే మళ్లీ చక్రం తిప్పవచ్చు.ఇవన్నీ ఆలోచించేల రాజీనామా చేశారు. ఇకపోతే వారం రోజుల్లోనే తన అధికార నివాసాన్ని ఖాళీ చేయనున్నట్లు ఆప్ వర్గాలు తాజాగా వెల్లడించాయి. దీంతోపాటు అన్ని ప్రభుత్వ సౌకర్యాలను కూడా వదులుకుంటారని తెలిపాయి. ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. మంగళవారం సాయంత్రం లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాను కలిసి తన రాజీనామా పత్రాన్ని సమర్పించారు. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను వదులుకోవాలని కేజీ నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ఈ మేరకు అధికార నివాసాన్ని వీడిన తర్వాత కేజీ, ఆయన కుటుంబం ఢిల్లీలోనే ఉంటారని ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ తెలిపారు. కేజ్రీవాల్ ఢిల్లీ ప్రజలతోనే ఉంటారని.. వారు ఉండేందుకు తగిన వసతి కోసం అన్వేషణ జరుగుతోందని చెప్పారు. 'అరవింద్ కేజ్రీవాల్ వారం రోజుల్లో తన అధికారిక బంగ్లాను ఖాళీ చేస్తారు. మేము కేజీ భద్రత గురించి ఆందోళన చెందుతున్నాము. ఇప్పుడు ఉన్న ఇల్లు ఆయన భద్రతకు చాలా ముఖ్యమైనది. కానీ ఆయన దాన్ని ఖాళీ చేయాలని నిర్ణయించుకున్నారు' అని సంజయ్ సింగ్ అన్నారు. అరవింద్ కేజ్రీవాల్ అవినీతి పరుడని బీజేపీ ఆరోపిస్తోంది. ఆయన నిజాయితీని ప్రశ్నిస్తూ గత రెండేళ్లుగా కేజీ పరువు తీసేందుకు ప్రయత్నిస్తోంది. మద్యం కేసులో బెయిల్ రావడం దాదాపు అసాధ్యం అనుకున్న సమయంలో.. కేజ్రీకి సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది' అని సంజయ్ సింగ్ పేర్కొన్నారు.




# కొత్త మద్యం పాలసీకి ఏపీ కేబినెట్ ఆమోదం

- అన్ని బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చేలా పథకం
- అందుబాటులోకి రూ.99కే నాణ్యమైన మద్యం
- భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీతారామరాజు పేరు
- చట్ట సభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు
- వాలంటీర్ల వ్యవస్థ పునరుద్ధరణపై కేబినేట్‌లో చర్చ

**అమరావతి, సెప్టెంబర్ 18 :** కొత్త మద్యం పాలసీకి ఏపి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ప్రైవేట్ మద్యం దుకాణాలకు అనుమతిస్తూ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.100 లోపు నాణ్యమైన మద్యం అందుబాటులోకి తేవాలని మంత్రివర్గం నిర్ణయించింది. రూ.99కే నాణ్యమైన మద్యం అందుబాటులోకి తేవడానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సీఎం చంద్రబాబు ప్రకటించిన వరద సాయం ప్యాకేజీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. బీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నిలబెట్టుకున్నారు. చట్ట సభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మంత్రిమండలి సమావేశంలో తీర్మానం చేశారు. బీసీలకు రిజర్వేషన్లపై కేంద్రానికి చంద్రబాబు కేబినెట్ సిఫార్సు చేసింది. బీసీలకు రిజర్వేషన్ల తీర్మానంపై చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సుదీర్ఘంగా సాగిన ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ భేటీలో నూతన మద్యం విధానానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. నాణ్యమైన మద్యం బ్రాండ్లు అందుబాటులో ఉంచాలని నిర్ణయించింది. సగటు మద్యం ధర రూ.99 నుంచి అందుబాటులో ఉంచాలని నిర్ణయించారు. భోగాపురం విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు విమానాశ్రయంగా నామకరణం చేస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. వాలంటీర్ల వ్యవస్థ పునరుద్ధరణపై కేబినేట్ సమావేశంలో చర్చించారు. గతేడాది ఆగస్టులోనే వాలంటీర్ల కాలపరిమితి ముగిసిందని అధికారులు తెలిపారు. ఏడాది క్రితమే వాలంటీర్లను జగన్ తొలగించారని.. 2023లో వాలంటీర్ల పదవీకాలం ముగిసినా రెన్యువల్ చేయలేదని మంత్రులు పేర్కొన్నారు. తప్పుడు విధానాలు.. దొంగ పద్ధతుల్లోనే జగన్ పాలన సాగించారని పలువురు మంత్రులు వ్యాఖ్యానించారు. వాలంటీర్ల పునరుద్ధరణపై మరింత సమాచారం తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. గత ప్రభుత్వంలో సాక్షి పత్రిక కొనుగోళ్ల పేరిట జరిగిన అవకతవకలపై కేబినెట్‌లో చర్చ జరిగింది. రెండేళ్లలోనే సాక్షి పత్రిక కొనుగోళ్ల కోసం ప్రభుత్వ ఖజానా నుంచి రూ.205 కోట్లు ఖర్చు చేశారని మంత్రులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా సాక్షికి జరిపిన చెల్లింపులపై విచారణకు సీఎం ఆదేశించారు. వాలంటీర్లు, సచివాలయాలకు దిన పత్రికల కొనుగోలుకు నెలనెలా ఇచ్చే రూ.200 రద్దు చేశారు. పోలవరం డయాఫ్రమ్ వాల్ నిర్మాణం సీడబ్ల్యూసీ సూచనల మేరకు పాత ఏజన్సీకే ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ఒకే ఏజెన్సీకే పనులు కేటాయించడం వల్ల తదనంతరం ఏమైనా సమస్యలు తలెత్తినా ఏజెన్సీ బాధ్యత ఉంటుందని మంత్రివర్గం అభిప్రాయపడింది. గత ప్రభుత్వం సాక్షి పత్రిక కొనుగోళ్లల్లో చేసిన అవకతవకలపైనా కేబినెట్‌లో చర్చ జరిగింది. రెండేళ్లల్లోనే సాక్షి పత్రిక కొనుగోళ్ల కోసం ప్రభుత్వ ఖజానా నుంచి రూ. 205 కోట్లు ఖర్చు చేశారని మంత్రిమండలి సమావేశంలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలియజేశారు.

నిబంధనలకు విరుద్ధంగా సాక్షికి జరిపిన చెల్లింపులపై విచారణకు ఆదేశిద్దామని ముఖ్యమంత్రి చెప్పారు. సాక్షి పత్రిక సర్క్యులేషన్ ఎంతుంది..ఏ నిబంధనల ప్రకారం సాక్షి పత్రిక కొనుగోళ్లకు నిధులు కేటాయించారనే దానిపైనా ఎంక్వైరీ వేయాలని పలువురు మంత్రులు పేర్కొన్నారు.



# మరోమారు కోవిడ్ పంజా

## కొత్త వేరియంట్ గుర్తింపు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 :** కోవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని ఎంతగా కలవర పెట్టిందో అందరికి తెలిసిందే. ఆ తరవాత ఇప్పుడు మంకీపాక్స్ కూడా కలవర పెడుతోంది. ఈ క్రమంలో కోవడి కొత్త వేరియంట్ మళ్లీ విజృంభిస్తోందన్న వార్త భయపెడుతోంది. కొవిడ్-19కు సంబంధించిన కొత్త వేరియంట్ ఎక్స్‌ఈసీ రూపంలో ఇప్పటికే యూరప్‌లో అంటు వ్యాధిలా విస్తరిస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ఏడాది జూన్‌లో ఈ ఎక్స్‌ఈసీ వేరియంట్‌ను తొలిసారి యూరప్‌లో గుర్తించారని తెలిపారు. అనంతరం ఈ వేరియంట్ యూకే, యూఎస్, డెన్మార్క్‌తోపాటు ఇతర దేశాలకు సైతం విస్తరించిందని పేర్కొన్నారు. ఇది రెండు ఒమిక్రాన్ సబ్ వేరియంట్స్ నుంచి ఎక్స్‌ఈసీ హైబ్రిడ్ రకంగా అవిర్భవించిందని వివరించారు. శీతాకాలంలో ఈ వైరస్ వ్యాప్తి చెందే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో దీనిని ఎదుర్కొనేందుకు వ్యాక్సిన్ లేదా బూస్టర్ డోస్ తీసుకోవాలని వైద్య నిపుణులు సూచించారు. తద్వారా ఆసుపత్రిలో చేరడం కానీ, అనారోగ్యం బారిన పడడం కాని ఉండదని చెప్పారు. ఇప్పటికే 27 దేశాల నుంచి 500 శాంపిల్స్ సేకరించగా.. ఆ నమూనాల్లో ఎక్స్‌ఈసీ వేరియంట్ గుర్తించినట్లు వెల్లడించారు. డెన్మార్క్, జర్మనీ, యూకే, నెదర్లాండ్స్‌లలో ఈ ఎక్స్‌ఈసీ బలంగా పెరుగుతుందని వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. జ్వరం, గోంతు మంట, దగ్గు, వాసన తెలియక పోవడం, ఆకలి లేకపోవడం, ఒంటి నొప్పులు ద్వారా కొత్త రకం కోవిడ్ ఎక్స్‌ఈసీ లక్షణాలను గుర్తించ వచ్చన్నారు. పరిశ్రుభతను పాటించడంతోపాటు స్వచ్ఛమైన గాలిని పీల్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలకు యూఎస్ సెంటర్స్ ఫర్ డిసీజస్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన (సీడీసీ) ఈ సందర్బంగా సూచించింది.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
గురువారం 19 సెప్టెంబర్ 2024


# అభ్యంతరాలుంటే చెప్పండి

- 21 లోపు ఓటర్ జాబితాపై ఎంపీడీఓలకు అందజేయాలి
- ఓటర్ జాబితా రూపకల్పనలో సహకరించాలి
- సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్
- వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 18:** గ్రామీణ ఓటర్ జాబితాను పకడ్బందీగా రూపొందించేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సంపూర్ణ సహకారం అందజేయాలని, ఓటరు జాబితా రూపకల్పనపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ కోరారు. బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మీనీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ తో కలిసి గ్రామీణ ఓటర్ల జాబితా రూపకల్పన పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికల నేపథ్యంలో గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా రూపకల్పనకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని, ఈ షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 13న గ్రామ పంచాయతీలలో వార్డుల వారీగా ఓటరు జాబితా సిద్ధం చేసి గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న 260 గ్రామ పంచాయతీల పరిధిలోని 2268 వార్డుల్లో మొత్తం 3 లక్షల 46 వేల 220 ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల చేశామని, ఇందులో గల అభ్యంతరాలు, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను సెప్టెంబర్ 21 లోపు సంబంధిత మండలాల ఎంపీడీఓలకు లిఖిత పూర్వకంగా సమర్పించాలని, సెప్టెంబర్ 26 లోపు అభ్యంతరాలను పరిష్కరించి, సెప్టెంబర్ 28న తుది ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, జిల్లా ఇంఛార్జి పంచాయతీ అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, జడ్పీ డీప్యూటీ సీఈఓ గీతా,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## మర్రిమడ్ల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్

**ప్రజానావ, కోనరావుపేట, సెప్టెంబర్ 18:** కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యాలయ ఆవరణం, తరగతి గదులు, సరుకులు నిలువ చేసే గది, కిచెన్, స్టోర్ రూం, తదితర వాటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. భోజన సదుపాయం, తరగతులు ఎలా బోధిస్తున్నారు అనే వివరాలను ఆరా తీశారు.. అన్ని సబ్జెక్టులలో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించేలా పాఠాలు బోధించాలని ఆదేశించారు. ఇక్కడ జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా విద్యా శాఖ అధికారి రమేష్, ప్రిన్సిపాల్ ఆర్ ఎస్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఆది శ్రీనివాస్ బర్త్డే

**రాబోయే రోజుల్లో ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి వరించాలి** — **కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా**





**ప్రజానావ, కోనరావుపేట:** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంతో పాటు నిమ్మపల్లి, బావుసాయిపేట, తదితర గ్రామాలలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనం మెచ్చిన నాయకుడు జనం నుంచి వచ్చిన నాయకుడు ఆది శ్రీనివాస్ అని రాబోయే రోజుల్లో మంత్రి పదవి వరించాలని అభివృద్ధి కోసం కృషి చేసే నాయకుని జన్మదిన వేడుకలను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని రాబోయే రోజుల్లో మరింత ఉన్నత పదవుల్లో ఉండాలని మంత్రివర్గంలో కూడా చోటు దక్కాలని ఆశిస్తున్నామని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, చేపూరి గంగాధర్, కచ్చకాయల ఎల్లయ్య, పెంతల శ్రీనివాస్, మానుక సత్యం, బందెల సదానందం, అజమ్ పాషా, నాగాండ్ల భూమేష్, ధర్ర రవి, అవధూత శ్రీధర్, బాసెట్టి నాగరాజు, శేఖర్, లవన్, రాజేశం,రాజాం, అంజి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి ఆత్మహత్యకు కారణమైన నిందుతురాలికి ఏడాది జైలు

ప్రజానావ, సిరిసిల్ల: సెపెటంబర్ 18 : వ్యక్తి ఆత్మహత్యకు కారణమైన నిందుతురాలికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ సిరిసిల్ల అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి రాధిక జైస్వాల్ తీర్పు వెల్లడించినట్లు సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. వివరాల మేరకు.. ఇల్లంతకుంట మండలం జంగారెడ్డి పల్లెకు చెందిన వొల్లాల మల్లయ్య అనే వ్యక్తి వద్ద కరీంనగర్ కు చెందిన కిన్నెర మల్లవ్వ అనే మహిళ 2017లో రూ.4.30లక్షలు అప్పుగా తీసుకొని తిరిగి మల్లయ్య కూతురు పెళ్లికి అప్పు తిరిగి ఇస్తానని స్టాంప్ పేపర్ పైన రాసి ఇవ్వగా, 2018లో మల్లయ్య తన కూతురి పెళ్లి ఖాయం కావడంతో మల్లవ్వను డబ్బులు అడుగగా, మల్లవ్వ డబ్బులు ఇవ్వకపోవడంతో పాటు బెదిరింపులకు పాల్పడ్డాడు. కూతురు పెళ్లి ఎక్కడ ఆగిపోతుందని తీవ్ర మనోవేదనకి గురైన మల్లయ్య తేదీ 19 ఆగస్టు 2018 రోజున పురుగుల మందు తాగి చనిపోయాడు. ఈ సంఘటనపై ఇల్లంతకుంట పోలీసులు కేసు నమోదు చేసి మల్లవ్వని రిమాండ్ కు తరలించి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో సీఎంఎస్ఎస్ఐ రవీంద్రనాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ నవీన్, సీఎంఎస్ హెడ్ కానిస్టేబుల్ శంకర్ కోర్టులో 10 మంది సాక్షులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల లక్ష్మీప్రసాద్ వాదించారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందుతురాలు మల్లవ్వకి ఏడాది జైలు శిక్ష విధించినట్లు డీఎస్పీ తెలిపారు. బెదిరింపులకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న కరీంనగర్ కు చెందిన కిన్నెర మల్లవ్వ అనే మహిళకు శిక్ష పడటంలో కీలంకంగా వ్యవహరించిన పీపీ వేముల లక్ష్మీప్రసాద్, కోర్టు కానిస్టేబుల్ నవీన్, సీఎంఎస్ హెడ్ కానిస్టేబుల్ శంకర్ ను ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందించారు.



# జననాయకుని జన్మదిన వేడుకలు

**ప్రజానావ, చందుర్తి:** జననేత ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని సనుగుల గ్రామంలో శ్రీ గోవిందరాజుల స్వామివారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి ఆలయ ప్రాంగణంలో పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రేషన్ బియ్యం పట్టివేత

**ప్రజానావ, సిర్పూర్(టీ) :** మండలంలోని వెంకట్రావు పేట్ గ్రామం వద్ద బుధవారం రెవెన్యూ అధికారులు మహారాష్ట్రలోని పోర్ష గ్రామానికి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్టు తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. బోధన్ పల్లి గ్రామానికి చెందిన నాందేవ్, తిరుపతి వద్ద నాలుగు క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకొని, సివిల్ సప్లై గోదాంకు తరలించారు. ఈ దాడిలో రెవెన్యూ సిబ్బంది గోపాల్ కమలాకర్, సాగర్ పాల్గొన్నారు

# విశ్వాసాన్ని కోల్పోతే మనుగడ అసాధ్యం

## టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ




**ప్రజానావ, సోమాజిగూడ:** ప్రజల విశ్వాసాన్ని కోల్పోయే మీడియా సంస్థలు సమాజంలో మనుగడ సాధించలేవని, ఇందుకుగాను ప్రజల ఆకాంక్షాలకు ప్రాధాన్యత ఇస్తూ, నోరులేని గొంతుకలకు గొంతుకగా నిలబడాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ అన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో 'పీపుల్ మీడియా పాయింట్' ఛానెల్ లోగో, కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నేడు సమాజంలో మీడియాపై రకరకాల చర్చ జరుగుతుందన్నారు. ముఖ్యంగా బడా పెట్టుబడిదారులు, రాజకీయ నేతలు, పారిశ్రామిక వేత్తల చేతుల్లోకి మీడియా సంస్థలు వెళ్లిపోవడంతో, సామాన్యులకు వార్తల్లో సరైన ప్రాధాన్యత దక్కడం లేదనే విమర్శలు వస్తున్నట్లు ఆయన తెలిపారు. యాజమాన్యాల వ్యక్తిగత ఎజెండాలు, ఆంక్షలతో జర్నలిస్టులు స్వేచ్ఛగా వారి భావాల్ని వ్యక్తం చేయలేక పోతున్నారని విరాహత్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం సోషల్ మీడియా విప్లవం కొనసాగడం శుభ పరిణామం అయినప్పటికీ, భావప్రకటన స్వేచ్ఛకు కూడా రాజ్యాంగంలో కొన్ని పరిమితులు, ఆంక్షలు ఉన్నాయనే విషయాన్ని విస్మరించరాదని ఆయన సూచించారు. అసంఘటిత కార్మికుల గొంతుకగా 'పీపుల్ మీడియా పాయింట్' సంస్థ యూట్యూబ్ ఛానెల్ ప్రారంభించడం మంచి పరిణామమని ఆయన స్వాగతించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఛానెల్ నిర్వాహకులు సంపత్ రెడ్డి, రాజిరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు కిరణ్, కృష్ణ సాగర్, అసంఘటిత కార్మికుల ఉద్యమ నాయకురాలు అనిత తదితరులు పాల్గొన్నారు.




# ముసాయిదా జాబితాపై అభ్యంతరాలుంటే చెప్పండి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ప్రజానావ, ఆసిఫాబాద్:** గ్రామపంచాయతీ ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు ఉన్నట్లయితే తెలియజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) దీపక్ తివారితో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 335 గ్రామపంచాయతీలలో గ్రామపంచాయతీ ముసాయిదా ఓటర్ల జాబితా వార్డుల వారీగా ప్రచురించడం జరిగిందని, ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 21వ తేదీ వరకు సంబంధిత గ్రామపంచాయతీలలో పంచాయితీ కార్యదర్శి, మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని తెలిపారు. ముసాయిదా జాబితా పై అందిన అభ్యంతరాలు ఈనెల 26వ తేదీ వరకు పరిశీలించి 28వ తేదీన తుది ఓటరు జాబితాను అన్ని గ్రామపంచాయతీలలో ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయాలలో జాబితా ప్రచురించడం జరుగుతుందని, ఆన్‌లైన్‌లో https://draftrolls.tsec.gov.in/gpwardwisevoterlistrural1.doలో పొందుపరచడం జరిగిందని, అర్హత గల ఓటర్లు తమ వివరాలు పరిశీలించుకోవచ్చు అని తెలిపారు. ఇలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించే దిశగా బూత్ స్థాయి అధికారులకు రాజకీయ పార్టీల పోలింగ్ ఏజెంట్లు పూర్తిస్థాయిలో సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి.. మాజీ ప్రజాప్రతినిధులు

**ప్రజానావ,, బెజ్జూరు:** బెజ్జూరు మండలానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, మాజీ వార్డు సభ్యులు బీఆర్ఎస్‌నుంచి కాంగ్రెస్‌లోకి చేరారు. బుధవారం బెజ్జూరులో పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ పెద్దల సుగుణ, మాజీ ఎంపీటీసీ నాయిని భాగ్య, వార్డు సభ్యులు పెద్దల లలిత, ఆదివాసీ నాయకులకు ఎమ్మెల్సీ దండే విఠల్ కండువాలు కప్పి, పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై స్థానిక సంస్థల ఎమ్మెల్సీ దండే విఠల్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లుగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టీపీసీసీ మెంబర్ అర్షద్ హుస్సేన్, ఉమ్మడి ఆదిలాబాద్ జడ్పీ మాజీ చైర్మన్ సిడెం గణపతి, జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు కొండ్ర జెగ్గగౌడ్, బెజ్జూర్ మాజీ జడ్పీటీసీ పంద్రం పుష్పాలత, పీఏసీఎస్‌చైర్మన్ కుర్సింగ ఓం ప్రకాశ్, డైరెక్టర్ రాచకొండ శ్రీవర్ధన్, కాంగ్రెస్ నాయకులు సామల రాజన్న, సిరుపురం సదాశివ్, తెలంగాణ జావిద్, ఎల్కారి రమేష్, నాహీర్ అలీ, రంగు సురేష్ గౌడ్, గుమ్ముల శ్రీనివాస్, బోల్లబోయిన రాజా శేఖర్, దుగుంట శైలేష్, ఆదివాసీ నాయకులు పెద్దల శంకర్, పోల్కా వెంకటి, మానేపల్లి మల్లేష్, తొర్రెమ్ వినోద్, పెద్దల నగేష్, పెద్దల వెంకటి, చింతపూడి ప్రకాష్, మేకల గొంతు, మెడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా సంస్థలను ఆదరించండి



**ప్రజానావ, ఆసిఫాబాద్:** ప్రజలు ప్రభుత్వ విద్యాసంస్థలను ఆదరించి తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చదివించాలని ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే కోరారు. మండలంలోని గుండి ప్రభుత్వ పాఠశాలను పదో తరగతిగా అప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో బుధవారం కలెక్టర్ వెంకటేష్ దోత్రే , అదనపు కలెక్టర్ దీపక్ తివారిని గుండి మాజీ ఎంపీటీసీ గాధవేని మల్లేష్ సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు చర్యలు చేపడుతామన్నారు. పాఠశాల ఉన్నతీకరణకు సహకరించిన మంత్రి సీతక్క, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ , డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు, కలెక్టర్ వెంకటేష్ దోత్రే, విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ లింగయ్యకు మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఏటా విద్యార్థులు గుండి నుండి జిల్లా కేంద్రం వచ్చేందుకు ఇబ్బందులు ఎదుర్కునే వారని, వర్షాకాలంలో గుండి వాగు ఉప్పొంగడంతో రాకపోకలు నిలిచిపోవడం ద్వారా విద్యార్థులు విద్యకు దూరమయ్యే వాళ్లని, తరగతి గది ఉన్నతీకరించడంతో సమస్య తీరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఈవో ఉదయ బాబు, నాయకులు అబ్దుల్లా, అమన్, దత్తు, శ్యామ్ రావు , అసద్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 21 వరకు తెలుపండి

## ఆదిలాబాద్‌కలెక్టర్ రాజర్ని షా



**ప్రజానావ, ఆదిలాబాద్:** ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉంటే ఈ నెల 21 వరకు పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తు సమర్పించవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. గ్రామస్థాయిలో ముసాయిదా జాబితాలను స్థానిక గ్రామ పంచాయతీ, మండల అభివృద్ధి అధికారి కార్యాలయాల్లో ఈ నెల 13 న ముసాయిదా జాబితా ప్రకటించిందన్నారు. ఈ జాబితాల పై అభ్యంతరాలు, ఆక్షేపణలను ఈ నెల 26లోగా పరిష్కరిస్తామన్నారు. తుది జాబితాను 28న ప్రచురిస్తామని పేర్కొన్నారు. అనంతరం వినాయక నిమజ్జనం విజయవంతంగా ముగిసిన సందర్భంగా కలెక్టర్‌ను ఉత్సవ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, సీఈఓ జితేందర్ రెడ్డి, డీపీవో శ్రీలత, డీఎల్‌పీవో, తహసీల్దార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రీజనల్ సైనిక్ వెల్ఫేర్ కార్యాలయం ప్రారంభం





**ప్రజానావ, ఆదిలాబాద్:** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో రీజనల్ సైనిక్ వెల్ఫేర్ కార్యాలయాన్ని బుధవారం కలెక్టర్ రాజర్షిషా ప్రారంభించారు. రూ. 8 లక్షలతో స్థానిక సంజయ్ నగర్ లో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా ఈ భవనాన్ని నిర్మించారు. కలెక్టర్ ఛాంబర్ లో రీజనల్ సైనిక్ వెల్ఫేర్ బోర్డు మీటింగ్ నిర్వహించారు. సిరికొండ కు చెందిన వెల్కర్ పూజకు రూ. 2 లక్షల చెక్కును కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వినోద్ కుమార్, జిల్లా యువజన క్రీడా, సైనిక్ సంక్షేమ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సంబంధాల అధికారి బి. తిరుమల, జిల్లా ఉపాధి కల్పన అధికారి మిల్కా, లీడ్ బ్యాంకు మేనేజర్, పరిశ్రమల శాఖ పర్యవేక్షకులు, మాజీ సైనిక సంఘం అధ్యక్షులు శంకర్ దాస్, ఉప అధ్యక్షులు అశోక్, సెక్రెటరీ మోహన్, క్యాషియర్ దేవన్న, మంచిర్యాల జిల్లా కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి, రవి, డిబి చారి, సత్తయ్య, మధు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయం ఎదుట మృతదేహంతో ధర్నా

- అన్ని విధాల ఆదుకుంటాం : ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు
- అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదం : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- రూ. 5 లక్షల చెక్కు అందజేతతో సద్దుమనిగిన ఆందోళన











**ప్రజానావ, కాగజ్ నగర్ :** గణేష్ నిమజ్జనంలో ప్రమాదవశాత్తు పడి మున్సిపాలిటీ కాంట్రాక్టు కార్మికుడు లింగంపల్లి నాగేష్ (46) మృతి చెందాడు. కార్మికుని కుటుంబానికి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ మృతదేహంతో బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట మృతుని కుటుంబీకులు ఆందోళన చేపట్టారు. వీరికి ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు, కాంగ్రెస్ ఇన్చార్జి రావి శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మృతుని కుటుంబానికి సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించారు. ప్రభుత్వం వెంటనే కార్మికుని కుటుంబానికి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భారత రాష్ట్ర సమితి నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగినట్లు అడిషనల్ కలెక్టర్ ను నిలదీశారు. ప్రభుత్వం రూ. 50 లక్షల పరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఘటన స్థలానికి చేరుకున్న అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల మృతుని కుటుంబీకులు , నాయకులతో మాట్లాడారు. చర్చల అనంతరం అడిషనల్ కలెక్టర్, సబ్ కలెక్టర్ ఎమ్మెల్యే రూ. 5 లక్షల చెక్కు అందజేశారు. ఒకరికి ఉద్యోగం, డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేస్తామి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే తన వేతనం నుంచి రూ. 1 లక్ష అందజేస్తానని, కార్మికుని కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన సద్దు మనిగింది.

# ఎస్పీఎం యాజమాన్యం మొండి వైఖరి మానుకోవాలి

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**ప్రజానావ, కాగజ్ నగర్:** సిర్పూర్ పేపర్ మిల్లు (ఎస్పీఎం) యాజమాన్యం మొండి వైఖరి మానుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక తన నివాసంలోఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్పీఎం యాజమాన్యం ఈ ప్రాంత కార్మికులకు తీవ్రంగా అన్యాయం చేస్తోందన్నారు. మిల్లు నుంచి వెలువడే కాలుష్యంగా ఈ ప్రాంత వాసులు తీసుకొని అవస్థలు పడుతుంటే ఇక్కడి వారికి మాత్రం జీతాలు రూ. 20 వరకు, స్థానికేతరులకు రూ. 40వేల వరకు అధిక జీతాలివ్వటం దారుణమన్నారు. అలాగే యాజమాన్యం కార్మికుల పట్ల అణగదొక్కి ధోరణి మానుకోవా లన్నారు. తమతో కష్టాలు తెలుపుకుందామని వస్తే వేధింపులు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్పీఎం క్రీడా మైదానంలో ఎగ్జిబిషన్ వెంటనే ఎత్తివేయాలన్నారు. ఈ ప్రాంతంలో కార్మికులకు ఇంత వరకు విధుల్లోకి తీసుకోకుండా కాలయాపన చేయటం సరికాదన్నారు. మున్సిపాల్ కాంట్రాక్టు కార్మికుడు నగేష్ మృతి చెందటం బాధకరంగా ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే పరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు ఏం చేస్తున్నా ఈనో ఇంత వరకు అర్థం కావటం లేదన్నారు. కార్మికుల సమస్యలను పట్టించుకోవటం లేదన్నారు. బోనస్ విషయంలో ప్రస్తావన చేయటం లేదన్నారు. ఇక రైతు రుణ మాఫీ ఇంత వరకు క్లారిటీ రావటం లేదన్నారు. రుణ మాఫీ విషయంలో ప్రభుత్వం ఇంత వరకు క్లారిటీ ఇవ్వటం లేదన్నారు. కేవలం కాలయాపన చేస్తూ పబ్బం గడుపుతున్నట్టు వివరించారు. మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, తదితరులు హైదరాబాద్ నుంచి నల్గొండకు హెలీక్యాప్టర్లో ప్రయాణం చేసి ప్రభుత్వ ఖర్చులు వృథా చేస్తున్నట్టు తెలిపారు. అసెంబ్లీ ఆవరణలో రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు రెండుగురే శ్యాంరావు, నలీం, దాసరి నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యూహాలు అవసరం లేదు

## బంగ్లాతో సిరీస్‌పై రోహిత్‌శర్మ వ్యాఖ్య

చెన్నై: బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్ కోసం తమకు ప్రత్యేకమైన వ్యూహాలు ఏం అవసరం లేదని టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్‌శర్మ స్పష్టం చేశాడు. మిగతా జట్ల లాగే బంగ్లాను ప్రత్యర్థిగా ఎదుర్కొంటామని అన్నాడు. తొలి టెస్టు పోరు కోసం సిద్ధమవుతున్న నేపథ్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా భేటీలో రోహిత్ పలు అంశాలపై మాట్లాడాడు. 'ప్రతీ జట్టు భారత్‌ను ఓడించాలనుకుంటున్నది. తద్వారా ఘనత సాధించేందుకు ప్రయత్నిస్తున్నది. ఆ ఉత్సాహాన్ని వాళ్లు అస్వాదించని. కానీ మా వరకు మ్యాచ్‌లు ఎలా గెలువాలన్నదే దానిపై మా దృష్టంతా. మా గురించి ప్రత్యర్థి ఏం ఆలోచిస్తుందన్న దానిపై మేము ఆలోచించం. ఇప్పటికే ప్రపంచంలోఇని ప్రతీ జట్టుతో భారత్ మ్యాచ్‌లు ఆడింది. ఇప్పటికిప్పుడు బంగ్లా కోసం ప్రత్యేకమైన వ్యూహం అవసరం లేదు. కొంతమంది కొత్త క్రికెటర్లు బాగా రాణిస్తున్నారు. వారిని ఎలా ఎదుర్కొవాలనే దానిపై మా గేమ్‌ప్లాన్ మాకుంది. కీలకమైన బౌలర్ల పని ఒత్తిడిని నిరంతరం పరిశీలిస్తూనే ఉంటాం. రానున్న సిరీస్‌లను దృష్టిలో పెట్టుకుని విశ్రాంతి కల్పిస్తాం. టెస్టు సిరీస్‌లకు ముందు దులీప్ ట్రోఫీ ఏర్పాటు చేయడం బాగుంది. దీని ద్వారా చాలా మంది క్రికెటర్లకు మంచి మ్యాచ్ ప్రాక్టీస్ దొరికింది' అని అన్నాడు.





# ఆ స్థానం ఎవరిదో..




దాదాపు ఆరు నెలల తర్వాత టీమ్ ఇండియా టెస్టులు ఆడబోతున్నది. సొంతగడ్డపై రెండు టెస్టుల సిరీస్‌లో బంగ్లాదేశ్‌తో తలపడనుంది. చెన్నయ్ వేదికగా ఈ నెల 19 నుంచి 23 వరకు తొలి టెస్టు జరగనుంది. ఇప్పటికే చెపాక్ స్టేడియంలో భారత ఆటగాళ్లు ప్రాక్టీస్ మొదలుపెట్టారు. మరోవైపు, ఈ టెస్టుకు టీమిండియా తుది జట్టు ఎంపికపై హెడ్ కోచ్ గంభీర్, కెప్టెన్ రోహిత్ కసరత్తు చేస్తున్నారు. ముఖ్యంగా బౌలింగ్ దళం కూర్పుపై ఫోకస్ పెట్టారు. అదనపు పేసర్‌ను తీసుకోవాలా?లేదా స్పిన్నర్‌ను తీసుకోవాలా? అనే దానిపై టీమ్ మేనేజ్‌మెంట్ ప్రణాళికలు రచిస్తున్నది. ఒక స్థానం కోసం యువ పేసర్ ఆకాశ్ దీప్, స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ పోటీపడుతున్నారు. చెపాక్ స్టేడియంలో ఎర్ర మట్టి పిచ్‌పై మ్యాచ్ జరిగే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది. నల్ల మట్టి పిచ్ స్పిన్నర్లకు సహకరిస్తుంది కాబట్టి ఎంపిక తేలికగా ఉండేది. కానీ, ఎర్రమట్టి పిచ్‌ను అంచనా వేయడం కష్టం. కాబట్టి, బౌలర్ల ఎంపిక గంభీర్, రోహిత్‌కు అదనపు తలనొప్పిగా మారనుంది. దక్షిణ భారత దేశంలో ఎక్కువగా వర్షాలు పడుతుండటంతో పిచ్ తేమగా ఉండే చాన్స్‌లు ఉన్నాయి. పిచ్ ఆరంభంలో పేసర్లకు, మ్యాచ్ జరిగేకొద్ది స్పిన్నర్లకు అనుకూలించనున్నట్టు నివేదికలు చెబుతున్నాయి. బౌలింగ్ దళంలో పేసర్లు బుమ్రా, సిరాజ్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజాలకు చోటు దాదాపు ఖాయమనే తెలుస్తోంది. మరో స్థానం కోసం పోటీ తీవ్రంగా ఉంది. ఎర్ర మట్టి పిచ్‌పై అదనపు పేసర్‌ను తీసుకుందామా? లేదా స్పిన్నర్‌ను తీసుకోవాలా? అని టీమ్ మేనేజ్‌మెంట్ కసరత్తు చేస్తున్నది. అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, ఆకాశ్ దీప్‌ల మధ్య పోటీ నెలకొంది. ఈ రేసులో అక్షర్ పటేల్ ముందు వరుసలో ఉన్నట్టు సమాచారం. అందుకు అతని బ్యాటింగ్ సామర్థ్యమే కారణం. అలాగే, స్పెషలిస్ట్ స్పిన్నర్‌ను తీసుకోవాలనుకుంటే కుల్దీప్‌ను ఎంచుకోవచ్చు. చెన్నయ్‌లో చివరిసారి ఆడినప్పుడు కుల్దీప్ రెండే వికెట్లు తీసుకున్నాడు. కానీ, ఇటీవల అతను సంచలన ప్రదర్శన చేస్తున్నాడు. మరోవైపు, బుమ్రా, సిరాజ్‌లకు తోడుగా మూడో పేసర్‌గా ఆకాశ్ దీప్ పేరును కూడా టీమ్ మేనేజ్‌మెంట్ పరిగణలోకి తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. ఇంగ్లాండ్‌పై 4వ టెస్టులో అరంగేట్రం చేసిన ఆకాశ్ ఆ మ్యాచ్‌లో మూడు వికెట్లతో ఆకట్టుకున్నాడు. మరి, తుది జట్టులో ఎవరికి చాన్స్ దక్కుతుందో చూడాలి.




## సిరాజ్‌తో పోటీని ఎంజాయ్ చేస్తా : లబుషేన్

టీమ్ ఇండియా పేసర్ మహ్మద్ సిరాజ్‌తో పోటీని ఆస్వాదిస్తానని ఆస్ట్రేలియా బ్యాటర్ మార్నస్ లబుషేన్ తెలిపాడు. తాజాగా స్టార్ స్పోర్ట్స్‌తో లబుషేన్ మాట్లాడుతూ.. సిరాజ్‌తో అనుబంధం గురించి వెల్లడించాడు. 'సిరాజ్‌తో పోటీని ఆస్వాదించడానికి చాలా కారణాలు ఉన్నాయి. 2015-16లో మేము అకాడమీలో కలిశాం. అతను ఎంఆర్‌ఎఫ్ అకాడమీకి పనిచేస్తున్నాడు. మేము ఒకరికొకరు వ్యతిరేకంగా ఆడాం. అప్పుడు సిరాజ్‌ను మొదటిసారి కలిశాను. అప్పటి నుంచి మా ఇద్దరి కెరీర్‌లు పురోగమిస్తున్నాయి. అందుకు ఆనందంగా ఉంది. క్రికెట్ పట్ల అతనికి అభిరుచి, ప్రేమ ఉన్నాయి. అతను ఎదగడాన్ని చూడటం సంతోషంగా ఉంది.' అని చెప్పుకొచ్చాడు. కాగా, భారత్, ఆస్ట్రేలియా మధ్య త్వరలో జరగబోయే బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో సిరాజ్, లబుషేన్ కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. ఆసిస్ గడ్డపైన జరుగుతున్న టెస్టు సిరీస్‌లో భాగంగా నవంబర్ 22-26 మధ్య తొలి టెస్టు జరగనుంది.



## అర్జున్‌కు 9 వికెట్లు

### అదరగొట్టిన అర్జున్ టెండూల్కర్

భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ ఒకే మ్యాచ్‌లో 9 వికెట్లు పడగొట్టి అదరగొట్టాడు. కర్నాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ (కేఎస్‌సీఏ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డాక్టర్ కె తిమ్మప్పయ్య మెమొరియల్ టోర్నమెంట్ 2024-25లో భాగంగా కేఎస్‌సీఏతో జరిగిన మ్యాచ్‌లో అర్జున్ (9/87) విజృంభించాడు. గోవా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న అర్జున్ చెలరేగడంతో ఆ జట్టు 189 పరుగుల తేడాతో విజయం సాధించింది.

# పురుషులతో సమానంగా..

## మహిళలకూ ఈక్వల్ ప్రైజ్‌మనీ ఐసీసీ కీలక నిర్ణయం

దుబాయ్: వచ్చే నెలలో దుబాయ్ వేదికగా జరుగనున్న ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్‌నకు ముందు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) కీలక నిర్ణయం తీసుకుంది. ఐసీసీ నిర్వహించే టోర్నీలలో పురుషులతో సమానంగా మహిళలకూ ప్రైజ్ మనీ ఇవ్వనుంది. తదుపరి పొట్టి ప్రపంచకప్ ఎడిషన్ నుంచే ఇది అందుబాటులోకి రానుంది. అక్టోబర్ నుంచి జరుగబోయే మహిళల టీ20 వరల్డ్‌కప్‌లో టైటిల్ గెలిచిన విజేతకు ప్రైజ్‌మనీగా 2.34 యూఎస్ మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో రూ.19 కోట్లు) దక్కనున్నాయి. గత ఎడిషన్‌తో పోల్చి తే ఇది 134 శాతం అధికం. రన్నరప్‌గా నిలిచే జట్టుకు 1.17 యూఎస్ మిలియన్ డాలర్లు (రూ.9.8 కోట్లు) అందుతాయి. 2022లో టీ20 ప్రపంచకప్ గెలిచిన ఆస్ట్రేలియాకు 1 యూఎస్ మిలియన్ డాలర్ల (రూ.8.37 కోట్లు) ప్రైజ్‌మనీ దక్కింది.



ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

8 గురువారం
19 సెప్టెంబర్ 2024




# యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా మ్యాడ్

సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్ లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం మ్యాడ్ యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ మూవీకి సీక్వెల్ మ్యాడ్ స్క్వేర్ వస్తుందని తెలిసిందే. మేకర్స్ ముందుగా ప్రకటించిన ప్రకారం ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఫస్ట్ లుక్‌లో సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్ చొక్కా, లుంగీలో స్టైలిష్‌గా కనిపిస్తూ..బాయ్స్ మ్యాడ్ మ్యాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో తిరిగొస్తున్నట్టు ఫస్ట్ లుక్ చెప్పకనే చెబుతోంది. ఈ మూవీ ఫస్ట్ సింగిల్‌ను ఈనెల 20న విడుదల చేస్తున్నట్టు తెలియజేశారు. సీక్వెల్‌కు కూడా కల్యాణ్ శంకర్ దర్శకత్వం వహిస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఫస్ట్ పార్టులోశ్రీగౌరి ప్రియా రెడ్డి, అనంతికా సనిల్‌కుమార్, గోపికా ఉద్యన్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. మరి సీక్వెల్‌లో ఎవరెవరు సందడి చేయబోతున్నారనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. ఈ చిత్రాన్ని నాగవంశీ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై హారికా సూర్యదేవర, సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నాడు.



# అందాల జాబిలి..
## మాళవిక మోహనన్

సౌత్ హీరోయినే అయినా.. గ్లామర్ విషయంలో నార్త్ బ్యూటీస్‌కు కూడా పోటి ఇచ్చే అందాల భామ మాళవిక మోహనన్. కెరీర్‌లో బిగ్ సక్సెస్‌లు లేకపోయినా.. ఫిలిం సర్కిల్స్‌లో ఈ బ్యూటీ పేరు గట్టిగానే వినిపిస్తుంటుంది. తాజాగా సోషల్ మీడియా వేదిక ఈ కోమలి షేర్ చేసిన ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి. మీరు కూడా ఈ ఫోటోలపై ఓ లుక్కేయండి. 4 ఆగస్టు 1993న కేరళ రాష్ట్రంలోని కన్నూర్ జిల్లాలోని పయ్యనూర్ లో జన్మించింది వయ్యారి భామ మాళవిక మోహనాన్. ప్రముఖ టోగ్రాఫర్ కె.యు.మోహనన్ కూతురు ఈ బ్యూటీ. మహారాష్ట్ర రాజధాని ముంబైలో పెరిగింది ఈ ముద్దుగుమ్మ. తన తండ్రిలనే టోగ్రాఫర్‌గా లేదా దర్శకురాలిగా అవ్వాలన్న ఆశతో ముంబైలోని విల్సన్ కాలేజీలో మాస్ మీడియాలో డిగ్రీ పూర్తి చేసింది. ప్రముఖ మలయాళ నటుడు మమ్ముట్టి నటించిన ఫెయిర్‌నెస్ క్రీమ్ కోసం కమర్షియల్ షూట్‌కి ఆమె తన తండ్రితో కలిసి వెళ్లింది. మాళవికకు నటనపై ఉన్న ఆసక్తి గురించి నటుడు ఆరా తీసి మలయాళ చిత్రంలో తన కుమారుడు దుల్కర్ సల్మాన్ సరసన నటించే అవకాశం కల్పించారు. తన నిర్ణయం కోసం కొంత సమయం తీసుకుని గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆలా పట్టం పోల్ అనే మలయాళీ చిత్రంతో కథానాయకిగా తొలిసారి నటించింది. 2016లో నాను మట్టు వరలక్ష్మి అనే చిత్రంతో కన్నడలో పరిచయం అయింది. 2019లో పేట చిత్రంతో తమిళ అరంగేట్రం చేసింది. ప్రస్తుతం ప్రభాస్ ప్రధాన పాత్రలో మారుతి దర్శకత్వంలో రాజా డీలక్స్ లో హీరోయిన్ గా తొలిసారి డైరెక్ట్ తెలుగు మూవీ చేస్తుంది.



# తెలుగులో జాన్వీ వరుస ప్రాజెక్టులు

ఎప్పుడైనా ఎవరికైనా గైడెన్స్ చాలా ముఖ్యం. మన ముందు రెండు దారులున్నప్పుడు, ఏ దారిని సెలక్ట్ చేసుకోవాలోననే తికమక కనిపించినప్పుడు, రెండిటిలో ఒకదాన్ని చూజ్ చేసుకోమని సలహా చెప్పేవాళ్లు కావాలి. తన జీవితంలో అలాంటి రోల్ పోషించింది కరణ్ జోహారేనని అన్నారు జాన్వీ కపూర్. ఇంతకీ ఆమెకు కరణ్ ఎలాంటి సజెషన్ ఇచ్చారు.? దేవరతో సౌత్‌లో అడుగుపెడుతున్నారు జాన్వీ కపూర్. యాక్సెప్ట్ చేయడానికి ముందు, ఆమెకు మరో తమిళ ఆఫర్ కూడా వచ్చిందట. అయితే రెండిటిలో దేనికి ఓకే చెప్పాలో అర్థం కాకుండా ఉండిపోయారట. ముందు.. టాలీవుడ్‌లో అడుగుపెట్టు. అక్కడి నుంచి ఛాన్సులు అవే వస్తాయని కరణ్ చెప్పడంతో దేవరకు సైన్ చేశారట. కరణ్ ఇచ్చిన సలహా తనకు చాలా బాగా ఉపయోగపడిందని అంటున్నారు జాన్వీ కపూర్. ఇప్పుడు రామ్‌చరణ్‌తో చేస్తున్నారు ఈ బ్యూటీ. ఇంకో రెండు కూడా సెట్స్ మీదున్నాయి. దేవరలో ఈమె రోల్ కోసం ప్రత్యేకంగా దృష్టిపెట్టానని అన్నారు కొరటాల. ఇప్పటి వరకు చేసినవి కూడా పది కాలాలపాటు గుర్తుండిపోయే పాత్రలే. సౌత్‌లోనూ అంతకు మించిన పేరు తెచ్చుకోవాలన్నది నా కల. అది జరిగితే మా అమ్మ ఆశయం నెరవేరినట్టేనని చెబుతున్నారు జాన్వీ.




# రామాయణం స్ఫూర్తితో దేవర.. తీసారేమో

## ట్రైలర్ చూసి అంచనా వేసిన రచయిత పరుచూరి

ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'దేవర' భారీ అంచనాల మధ్య దసరా కానుకగా 27న ప్రపంచవ్యాప్తంగా అది ప్రేక్షకుల ముందుకురానుంది. ఇటీవల విడుదలైన దీని ట్రైలర్ మంచి ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది. తాజాగా ఈ ట్రైలర్‌పై ప్రముఖ రచయిత పరుచూరి గోపాలకృష్ణ మాట్లాడారు. 'దేవర' టీమ్‌కు శుభాకాంక్షలు చెబుతూ ప్రత్యేక వీడియో విడుదల చేశారు. 'రావణాసురుడి కోసం రాముడు సముద్రాన్ని దాటిన ఘట్టాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఇందులో కొన్ని సన్నివేశాలు రూపొందించారేమో అని అనిపించిం ది. రాముడు సముద్రాన్ని దాటినట్లు 'దేవర'లోనూ ఎన్టీఆర్ పడవపై నిల్చొని సముద్రాన్ని దాటుతున్నట్లు చూపించారు. సముద్ర తీరపాత్రం నేపథ్యంలో



ఇది రానుంది. ఇందులో మా చిన్నరామయ్య (ఎన్టీఆర్) పాత్రలో గమ్మత్తులు ఉన్నట్లు అర్థమవుతోంది. దేవర, భైరవగా కనిపించ నున్నాడు. దేవర అంటే హీరో అని అర్థమవుతోంది. మరి భైరవ విలన్ వైపు ఉంటాడేమో అనిపించింది. అలానే హీరోయిన్‌తో సరదాగా, అమాయకత్వంగా మాట్లాడడం చూస్తే.. కొరటాల శివ తన స్క్రీన్‌ప్లేతో ప్రేక్షకుల ఆలోచనలతో ఆడుకోవడం ఖాయం అనిపిస్తుంది. 'రక్తంతో సముద్రం ఎరుపెక్కే కథ..' అని అన్నారు. అంటే సముద్రంలోనే యుద్ధం జరుగుతుందని ఓ డైలాగుతో చెప్పారు. 'మనిషికి బతికేంత ధైర్యం చాలు.. చంపేంత కాదు' అని డైలాగ్ ఉంది. ఈ డైలాగుతో ఎన్నో ఆలోచనలు కలిగించారు. 'దేవరని చంపాలంటే సరైన సమయమే కాదు.. సరైన ఆయుధమూ దొరకాలి' అన్నారు. రామాయణంలోనూ రాముడు ఎన్నో బాణాలు ఉపయోగించాడు. అలానే ఇందులోనూ ఎన్నో ఆయుధాలు ఉపయోగించినట్లు తెలుస్తోంది. ఇందులోని ప్రతీ అంశం రామాయణాన్ని పోలి ఉంటుందనిపిస్తుంది' అని పరుచూరి గోపాలకృష్ణ అన్నారు 'దేవర' సూపర్ హిట్ అవ్వాలని ఆయన కోరుకున్నారు.

Printed, Published and Owned by **Adula Thirupathi,** Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street,Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO : **TELTEL/2023/87657**